వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 6, జనవరి, 2023 — 16 పేజీలు




## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

16లో..

# అన్నల పేరుతో హత్యా పథకం








కారణమేమిటో తెలియదుకానీ ఓ కానిస్టేబుల్‌ను ఖతం చేయడానికి ఆర్ఎస్ఐ ఓ హత్యా పథకాన్ని రూపోందిచాడు. రెడీమేడ్ అన్నలను నియమించుకున్నాడు. వారంతా సమీప అటవీ ప్రాంతంలో సమావేశం నిర్వహిస్తున్న సమయంలో సదరు ఆర్ఎస్ఐ అధికారులకు ఉప్పందించడంతోపాటు సదరు కానిస్టేబుల్‌ను తీసుకొని అడవులకు వెళతాడు. అక్కడ ఎదురు కాల్పులు జరుగుతాయి. ఈ కాల్పుల్లో ఆ కానిస్టేబుల్ మాత్రమే హతమవుతాడు.. ఇదీ ప్లాన్... సీన్ కట్ చేస్తే అన్నల పేరుతో ఆర్ఎస్ఐ పన్నిన హత్యా పథకాన్ని ఇంటిలిజెన్స్ పోలీసులు పసిగట్టారు. పోలీస్ కమీషనర్‌కు సమాచారం ఇచ్చారు. అంతే చావాల్సిన కానిస్టేబుల్ క్షేమంగా బయటపడ్డాడు. చంపాలనుకున్న ఆర్ఎస్ఐ కటకటాటపాలయ్యాడు. పోలీసుశాఖలో ఈ వ్యవహారం తీవ్ర కలకలాన్ని రేపింది.

తాడ్వాయి, ప్రభాతవార్త

- కానిస్టేబుల్‌ను కడతేర్చేందుకు కళ్ళు చెదిరే స్కెచ్
- ఆర్ఎస్ఐ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో అంతా రెడీ
- ఇంటిలిజెన్స్ అప్రమత్తంతో తప్పిన ప్రమాదం
- పోలీసుల అదుపులో ఆర్ఎస్ఐతో సహ పలువురు మాజీలు

వివరాలు 2లో..

## రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిచిన జనగామ మున్సిపాలిటీ



16లో..

## మిర్చి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



8లో..

## మినీ మేడారం జాతర పనులు త్వరితగతిన పూర్తిచేయాలి



16లో..

- స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

ములుగు, జనవరి 5, ప్రభాతవార్త : ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 4 వ తేదీ వరకు జరిగే మినీ మేడారం జాతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో గురువారం మినీ మేడారం జాతర పనులపై జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పీఓ అంకిత్ లతో కలిసి సమీక్షా సమావేశం జరిగింది.

## కేసముద్రం బిఆర్ఎస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు

- మార్కెట్ పదవి ఇప్పించిన ఎమ్మెల్యేను మరిచారు?
- మండల ప్రజాప్రతినిధులకు సమాచారమివ్వని మార్కెట్ కమిటీ
- ఎమ్మెల్సీతో చైర్మన్ నారాయణరావు సన్మానాలు



2లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: జిల్లాలోని కేసముద్రం మండలం మహబూబాబాద్ నియోజక వర్గంలో ఒక గుండెకాయ లాంటిది. ఇక్కడ రాజకీయ చైతన్యంతో పాటు నమ్మిన వ్యక్తులను అన్ని విధాల ఆదుకునే గుణాలు ఉన్న నేతలు ఉన్నారు. ఇలాంటి సమయంలో గత రెండు సంవత్సరాల క్రితం మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కేసముద్రం మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన మర్రి నారాయణరావు అనే వ్యక్తికి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని ఇచ్చారు.

## కేసముద్రం బిఆర్ఎస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు



(మొదటి పేజీ తరువాయి..)

అయితే గత రెండురోజుల క్రితం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవితో పాటు పాలకమండలి పదవీకాలం ముగిసిన సందర్భంగా మార్కెట్ చైర్మన్ పదవి ఇచ్చిన ఎమ్మెల్యేను పిలవకుండా పదవి వచ్చే సమయంలో సంబంధం లేని వ్యక్తి అయిన తక్కెళ్లపల్లి రవీందర్ రావును పదవీ విరమణ సభకు పిలిచి సన్మానాలు పొందారు. అంతేకాకుండా రెండు సంవత్సరాల పాటు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి చైర్మన్ నారాయణతో కలిసి కృషి చేసిన పాలక మండలి సభ్యులకు కూడా పదవీ విరమణ కార్యక్రమానికి పిలవకపోవడం పట్ల సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. రెండు సంవత్సరాల పదవీ కాలంలో వ్యవసాయ మార్కెట్ పరిధిలో నియామకాలు చేపట్టి సిబ్బందితో పాటు ఇతర అనేక పనులపై చేతివాటం గుట్టు చప్పుడు కాకుండా జరిగినట్లు చర్చ జరుగుతుంది. ఇదిలా ఉండగా మార్కెట్‌కు వచ్చే ఆదాయం గండి కొట్టినట్లు చర్చ జరుగుతుంది. మార్కెట్‌లో పనిచేసే సిబ్బందిని (డ్రైవర్) తన వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించుకొనుచున్నట్లు పాలకమండలి సభ్యులే బాహాటంగా అంటున్నారు. ఇదిలా ఉండగా మార్కెట్ పదవీకాలం ముగింపు సభకు ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను ఆహ్వానించకుండా స్థానిక మండల జెడ్పీటీసితో పాటు ఎంపీపి, ఇతర ప్రజాప్రతినిధులను కూడా పిలవకపోవడం కేవలం ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావును ఈ సభకు పిలుచుకొని సన్మానాలు పొందడమేమిటని, సొంత పార్టీ నాయకులే ప్రశ్నిస్తున్నారు. మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు మండలంలో వ్యవహరిస్తున్న తీరును చూస్తే ఇతర పార్టీలకు అవకాశం కల్పిస్తున్నట్లు కనబడుతుందని ఇలాగైతే బిఆర్ఎస్ పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదముందని, ఇప్పటికైనా రాష్ట్ర పార్టీతో పాటు జిల్లా నాయకత్వం నారాయణరావు వ్యవహరిస్తున్న తీరు పట్ల పూర్తి స్థాయిలో విచారణ చేసి మండలంలో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా చూడాలని మండలంలోని పార్టీ నాయకులతో పాటు ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

## అన్నల పేరుతో హత్యాపథకం

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నట్టుండి జిల్లాలోని పోలీసు శాఖలో పనిచేస్తున్న ఓ అధికారి తెర చాటున వ్యూహరచన చేసిన ఉదాంతాన్ని ఇంటెలిజెన్స్ పోలీసు అధికారులు వెలుగులోకి తెచ్చారు. ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి అడవుల్లో ఓ ముఠాకు నాయకత్వం వహించిన మాజీ మావోయిస్టు నేత తుపాకుల శిక్షణ ఇచ్చినట్లు తెలిసింది. హన్మకొండలో కమిషనరేట్ పరిధిలోని పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్‌ను హతమార్చేందుకు ఓ మాజీ నక్సల్స్ నేతతో చేతులు కలిపాడు. వీళ్ళతో పాటు మరికొందరు వ్యక్తులతో కలిసి ముఠాగా ఏర్పాటు చేసినట్లు గంజాయి స్మగ్లర్ల వద్ద తపంచాలను కొనుగోలు చేసి వాటిని ఈ వ్యక్తులకు ఇచ్చి తాడ్వాయి అడువుల్లో వారంరోజుల పాటు కాల్పులకు రిహాసల్స్ శిక్షణ ఇచ్చినట్లు తెలిసింది. అంతేకాకుండా ఏజెన్సీ అడవుల్లో మావోయిస్టులు మకాం వేశారని, ఈ విషయం తమకు తెలిసిందని, జిల్లా అధికారులకు చెప్పి వాళ్ళ అనుమతి పొంది ఈ హెడ్‌కానిస్టేబుల్‌తో పాటు మాజీ మావోయిస్టు ముఠా సభ్యులతో అడవుల్లోకి వెళ్ళేందుకు వ్యూహరచన చేసినట్లు తెలిసింది. జిల్లాలోని పోలీసు హెడ్ ఆఫీస్‌పై ఇంటెలిజెన్స్ అధికారుల దృష్టి పడింది. రహస్యంగా ఏఆర్ ఎస్సై మరొక కానిస్టేబుల్ ఫోన్‌లో మాట్లాడుతున్న సంభాషణాన్ని పసిగట్టినట్లు తెలిసింది. ఈ విషయాన్ని అంతా కూపీ లాగి కమిషనర్ దృష్టికి తెచ్చినట్లు సమాచారం. ఈ ఉదాంతం వెలుగులోకి రావడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతుంది. రంగంలోకి దిగిన పోలీసు అధికారులు ఆపరేషన్ ప్రారంభించి ఈ ఉదాంతానికి పాల్పడుతున్న పోలీసులు, మావోయిస్టు నేత మరికొందరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. జిల్లాలలోని 9 మండలాలకు చెందిన పోలీసు స్టేషన్‌లలో గుబులు పుట్టిస్తుంది. అంతా అప్రమత్తం అయ్యినట్లు సమాచారం.

## వైభవోపేతంగా రాపత్తు ఉత్సవం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయ నోత్సవాలలో భాగంగా రాపత్తు ఉత్సవాలలో ఐదవ రోజు స్థానిక తహసిల్దార్ నివాసం వద్ద ఉన్న శ్రీరామదాస మండపంలో వైభవోపేతంగా గురువారం స్వామివారి రాపతోత్సవం కార్యక్రమం జరిగింది. అధ్యయనోత్సవాలలో ముఖ్యఘట్టాలైన తెప్పోత్సవం, వైకుంఠ ద్వారదర్శనం ముగిసిన అనంతరం జరిగే రాపత్తు ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ సిబ్బందితో కలిసి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా వేళుళ్ళతో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ స్థానిక యూ.బీ రోడ్డులోని తహసిల్దార్ నివాసం వద్ద ఉన్న శ్రీరామదాసు మండపంనకు చేరుకున్నారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ దంపతులు స్వామి వారిని ప్రత్యేక పూజలు నిర్వహించి సేవలో తరిం చారు. డి.టి శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నర్సింహారావు, బిక్కు లాల్, సిబ్బంది రమేష్, నవీన్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సాయి మందిరంలో అన్నదానం

**భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:**

జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయిబాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబా వారికి అభిషేకం, అర్చనలు జరిపారు. స్వర్ణహారం స్వర్ణ కిరీటం అలంకరింపజేశారు. నూతన సంవత్సరం మొదటి గురువారం పురస్కరించుకుని మాగంటి సూర్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదానం జరిపారు. 900 మంది భక్తులు బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు. వందమందికి వృద్ధాశ్రమానికి భోజనం అందజేయడం జరిగిందని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాగంటి ప్రసాద్, మాగంటి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వవిప్ రేగాకు ఘనసన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 5:**

మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ గ్రామంలో పిల్లారిశెట్టి హరిబాబు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నూతనసంవత్సరం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో అందరూ ఆనందంగా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం



నర్సింహారావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్, రైతుసమన్వయ సమితి అధ్యక్షులు ఆర్.వెంకట్‌రెడ్డి, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు వి.కృష్ణమోహన్, ప్రముఖ కాంట్రాక్టర్ పీవీ.చారి, పొనుగోటి కిషన్‌రావు, లయన్స్ ఎం.నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, గాజుల పూర్ణచందర్‌రావు, బొడ్లపాటి వెంకన్న, చింతపల్లి శ్రీరాములు, కత్తి రాము, భూక్యా ప్రసాద్, తార, డాక్టర్ జయశ్రీ, కె.చంద్రమోహన్, ఎం.సారంగపాణి లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలు చర్యలు తీసుకుంటుంది**

**-రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం ఐటిడిఏ, ట్రైకార్ ద్వారా గ్రామీణ గిరిజన మహిళల జీవనోపాధి కోసం ప్రవేశపెడుతున్న వివిధ రకాలైన పథకాలు గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకుని ఉపాధి పొంది వారి కుటుంబాలను పోషించుకోవాలని అలాగే పది మంది మహిళలకు ఉపాధి చూపేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం భద్రాచలంలోని శ్రీ లక్ష్మీ గణపతి జాయింట్ లేబిలిటీ గ్రూప్‌లోని మహిళలు తయారు చేస్తున్న న్యూట్రిషన్ కేంద్రాన్ని, జిసిసిలోని షాంపూ, సబ్బులు తయారీ కేంద్రం ఐటిడిఏలోని ఎమ్మెస్ యూనిట్ ద్వారా



తయారు చేస్తున్న జ్ఞాపకం కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని దానిలో భాగంగా గిరిజన విద్యార్థుల సంక్షేమం కొరకు ఆశ్రమం పాఠశాలలను వసతి గృహాలు గురుకులాలు ఈఎంఆర్ఎస్ పాఠశాలలను నెలకొల్పి చక్కని విద్యుత్‌తోపాటు బాలికలకు పరిపుష్టికరమైన ఆహారం అందించడంతోపాటు వారికి ఆరోగ్య పరిరక్షణకు న్యూట్రిషన్ ఫుడ్, షాంపులు, సబ్బులు, ఆడపిల్లలకు న్యాప్కిన్లు జీసీసీ ద్వారా అందించి వారి యొక్క చదువు సక్రమంగా జరగడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందించవలసిన విషయమని, అలాగే న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేస్తున్న మహిళలు గిరిజన విద్యార్థులు మన సంస్థ నుండి సరఫరా చేసిన పౌష్టికారమైన ఆహారాన్ని తీసుకుంటున్నందున చాలా జాగ్రత్తగా తయారుచేసి నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్‌ను సరఫరా చేయాలని అలాగే షాంపూలు, సబ్బులు కూడా అలాగే తయారు చేయాలని ఎటువంటి కల్తీ రకమైన ద్రావణాన్ని వాడకూడదని అన్నారు. అనంతరం న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేస్తున్న మహిళలు జిసిసి ద్వారా సరఫరా చేసిన జొన్నలను ఇతర వస్తువులను నాణ్యమైనవి తీసుకొని చాలా పరిశుభ్రంగా న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేస్తున్నామని తెలిపారు. అలాగే షాంపూలు సభ్యులు తయారు చేస్తున్న మహిళలు సబ్సిడీ కింద 60% బ్యాంకు లోన్ 30% మా యూనిట్ తరపున సభ్యులందరం కలిసి 10% ఈ యొక్క సంస్థను నడిపిస్తున్నామని క్రమం తప్పకుండా ఇక్కడ తయారు చేస్తున్న వస్తువులు అన్ని ఆశ్రమం పాఠశాలలకు, వసతి గృహాలకు గురుకులాలకు, ఈఎంఆర్ఎస్ పాఠశాలలకు సరఫరా చేస్తూ అలాగే గిరిజన గ్రామాలలోని డిఆర్ డిపోలో కూడా అందిస్తున్నామని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలోనే కాక బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలలకు కూడా వచ్చే సంవత్సరం ఈ యూనిట్ల ద్వారా తయారయ్యే న్యూట్రిషన్ ఫుడ్, షాంపూలు, సబ్బులు, న్యాప్కిన్స్ సరఫరా చేయడానికి మా తరపున ప్రణాళికలు సిద్ధం చేసి అందరికీ ఆదేశాలు జారీ చేస్తామని ఆయన గ్రూప్ మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జిఎం శంకర్రావు, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్‌బాబు, చైర్మన్ పిఎ గంగారం, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, డిఎంజీసీసీ విజయ్‌కుమార్, గ్రూప్ మహిళలు రామమ్మ, రాధ, చుక్కమ్మ, సులోచన, బేబీ, రాణి, రంజిత, సాయి పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**పాలకుర్తి, జనవరి5 ప్రభాతవార్త :**

ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీని మండల నోడల్ అధికారి యాకయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం నుంచి నిరంతరంగా ఇస్తున్న అక్రమ డిప్యూటేషన్‌ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు, జీపీఎఫ్ బిల్లు చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వాటిని చెల్లించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను చెల్లించాలని, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో



సంఘం మండల ప్రధాన కార్యదర్శి వెంకటనర్సయ్య, శేషగిరిరావు, సుల్తానా ఇందిరా, శ్రీనివాస్ కుమారి, విజయ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**కొడకండ్ల, జనవరి5 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలో బుధవారం రాత్రి ఆర్థిక ఇబ్బందులతో వావిలాల వెంకటేశ్(38) ఉరివేసుకుని ఆత్మ హత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య స్రవంతి, ఇద్దరు పిల్లలుహర్షిత్, దీక్షత్ ఉన్నారని తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు గురువారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ కొమురెల్లి తెలిపారు.

## నేటినుంచి బడిబయటి పిల్లల గుర్తింపు సర్వే

**జఫర్‌గడ్, జనవరి5 ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలోని బడిబయట పిల్లల వివరాలు నమోదు శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని మండల నోడల్ ఆఫీసర్ పర్వేజ్ తెలిపారు. ఈసందర్భంగా నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ హాబిటేషన్ వారిగా డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని ఎవరుకూడా బడి బయట ఉండకుండా బడిలో చేర్పించాలని ఈ సర్వేలో మండలంలోని సీఆర్‌పీలు, ఐఈఆర్‌పీలు పాల్గొంటారని తెలిపారు. ఈసర్వేను జిల్లా స్థాయి ఆఫీసర్లు, మండలస్థాయి అధికారులు, కస్టర్‌నోడల్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ సర్వే ఆరవ తేదీ నుంచి 18వ తేదీవరకు జరుగుతుందన్నారు.

## బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం

**బచ్చన్నపేట, జనవరి5 ప్రభాతవార్త :**

నియోజకవర్గాల్లో బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశాల్లో భాగంగా బచ్చన్నపేట మండల అధ్యక్షులు సంది సోమిరెడ్డి అధ్యక్షతన జరిగిన సన్నాహక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ నియోజకవర్గ ప్రభారి, బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బల్ల శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, ఎలికట్టె మహేందర్, ఈర్లనవీన్‌కుమార్, జయంతి విజయ్‌కుమార్, నీల రమేష్, ముక్కెర కరుణాకర్‌రెడ్డి, జూకంటి గణేష్, బంగారు మహేష్, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలను చేరదీసి మనోధైర్యం కల్పించాలి

**దుగ్గొండి, జనవరి 5, ప్రభాతవార్త**

సమాజంలో అనాద పిల్లలను చేరదీసి మనోధైర్యం కల్పించాలని తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో గురువారం బాలవికాస సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనాద పిల్లలకు బాలవికాస ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ పిల్లలను సమాజంలో చిన్నచూపు చూడకుండా చేరదీసి అధైర్యపడకుండా చిన్నపిల్లలను చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగదేవిపల్లి సర్పంచ్ గోనె మల్లారెడ్డి, శివాజినగర్ సర్పంచ్ లింగంపల్లి ఉమా రవీందర్, మాజీ సర్పంచ్ కూస రాజమౌళి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రణదీప్, బాలవికాస ప్రతినిధులు, లత, కోఆర్డినేటర్ శ్రీదేవి, రజిత, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా బైరగోని కనకయ్యగౌడ్

**బచ్చన్నపేట, జనవరి5 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండల ఆదర్శ గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ నియామకం గురువారం మండలకేంద్రంలో జరిగింది. ఈసందర్భంగా మండల ఆదర్శ గ్రామీణ వైద్యులసంఘం అధ్యక్షులుగా బైరగోని కనకయ్యగౌడ్, కార్యదర్శిగా చిక్కుడు మల్లేశం, ఉపాధ్యక్షులుగా నారా ప్రసాద్, కోశాధికారిగా ఏల కృష్ణమూర్తి, కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉమాకాంతం, గౌరవ అధ్యక్షులుగా కేతోజు భాస్కరాచారి, జిల్లా కోశాధికారిగా మంతెన రమేష్ ఆధ్వర్యంలో ఎన్నిక జరగగా కార్యవర్గ సభ్యులుగా ఎలికట్టె శ్రీనివాస్, బత్తుల రాజేందరన, మాదూరి రామనాథం, ఇటికల అభినయ్, దొంతుల ఉమామహేష్ పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ ముదిరాజ్ మహాసభ ర్త్రాష కన్వీనర్‌గా శానబోయిన

**నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త**



తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా శానబోయిన రాజ్‌కుమార్ నియమితులయ్యారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే బండ ప్రకాష్‌రాజ్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు. డివిజన్‌లోని వెంకటాపురం గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం పలు దేశాలలో ఉన్న ముదిరాజ్ జాతిని ఐక్యం చేస్తూ వారి అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విదేశాలలో ఉన్న ఎన్ఆర్ఐని ఏకం చేసేందుకు గాను ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర కన్వీనర్‌గా నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## దుగ్గొండి డాక్టర్‌గా కిరణ్‌రాజ్

**దుగ్గొండి, జనవరి 5, ప్రభాతవార్త**



దుగ్గొండి ప్రాథమిక వైద్యాధికారిగా కిరణ్‌రాజ్ విధుల్లో గురువారం చేరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం శశ్వాత ప్రాతిపాదికన వైద్యధికారుల నియామకం చేపట్టారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేశారు. ఈ మేరకు కిరణ్‌రాజ్ ఉత్తర్వులు అందుకొని దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి సిబ్బంది కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామన్నారు. సిబ్బంది సహకారంతో మెరుగైన వైద్య సేవలందిస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తామన్నారు.

## ఎమ్మార్పీఎస్‌తోనే అణగారిన వర్గాలకు న్యాయం



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి5 ప్రభాతవార్త :**

సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపుమాపేందుకు చేసే ఉద్యమమే మాదిగ దండోర ఉద్యమమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ అన్నారు. గురువారం డివిజన్‌కేంద్రంలోని కెఆర్ గార్డెన్‌లో రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ నిర్మాణ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గోవింద్ నరేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ఫలాలు అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయాలని కోరారు. అందుకోసం పార్లమెంట్‌లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని ఆమోదింపచేయాలని డిమాండ్‌చేశారు. ఈనెల 11న బెంగుళూరులో జరగబోయే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్, జిల్లా ఇన్‌చార్జి ఇనుమల నర్సయ్య, జిల్లా కోకన్వీనర్ ఇనుమల అనిల్, చాడ ఏలియా, నాగరాజు, గోవింద్ ఇసాక్ పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం చేయాలి




**జఫర్‌గడ్, జనవరి5 ప్రభాతవార్త :**

వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వాలు సమనరగ చట్టం చేయాలని బీకెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ అన్నారు. గురువారం జఫర్‌గడ్ మండలం తీగారం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేదానికి కుట్రలు పన్నుతుందని అన్నారు. ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రచేసి కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడం, అర్హులైన వారికి జాబ్‌కార్డులు ఇవ్వకపోవడం ఇందులో భాగమేనని ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తెచినచంది కమ్యునిస్టు పార్టీలేనని అన్నారు. అర్హులైన కూలీలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాల సాగుభూమి ఇవ్వాలని, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లు, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపెద్ద మైసయ్య, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని వెంకట్‌రెడ్డి, రైతుసంఘం నాయకులు యాకూబ్‌పాషా, గ్రామనాయకులు అల్వార్ బుచ్చయ్య పాల్గొన్నారు.

## నేడే మెగా క్రికెట్ టోర్నమెంట్స్ ఫైనల్స్..

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి5 ప్రభాతవార్త :**

మండలంలోని నమిలిగొండ గ్రామశివారున కడియం ఫౌండేషన్ సౌజన్యంతో కడియం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌లో భాగంగా నేడు(శుక్రవారం) ఫైనల్స్ పోటీలు నిర్వహించబడునని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న తెలిపారు. ఈమేరకు గురువారం రఘునాథపల్లి మండల మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని టాస్‌వేసి సెమిఫైనల్స్ పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, జిల్లానాయకులు మల్కాపురం లక్ష్మయ్య, పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్, గడ్డమది కిరణ్, వడ్లకొండ శివప్రసాద్, హుస్సేన్, బందకుమారస్వామి, రవియాదవ్, కుమార్, రాజేష్‌నాయక్, సుధాకర్‌బాబు, హఫీజ్, కడియం యువసేన అధ్యక్షులు ఎలమకంటి నాగరాజు పాల్గొన్నారు.

పరకాల వార్త

## వడ్లకొండలో సంక్రాంతి సంబరాలు

పర్వతగిరి, జనవరి 5, ప్రభాతవార్త



మండలంలోని వడ్లకొండ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను స్థానిక సర్పంచ్, సర్పంచ్‌లు, ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలకు, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపేందుకు ఆటలు పోటీలు నిర్వహించారు. మహిళలు కబడ్డీ, కోకో, పరుగు పందెం ముగ్గుల పోటీ తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, మాజీ ఎంపిపి వల్లందాసు రంగయ్య, వార్డు సభ్యులు మనోహర్, మాధవి, కార్యదర్శి సునీల్, గ్రామస్తులు రంగయ్య, కుమార్, సీసీ రమాదేవి, సీఏలు కవిత, ఐలయ్య, ఆశవర్కర్లు మహిళా సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపిపి

రాయపర్తి, జనవరి 5, ప్రభాతవార్త




రాయపర్తి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2023 పిఆర్‌టియు టీఎస్ నూతన క్యాలెండర్‌ను గురువారం ఎంపిపి జినుగు అనిమిరెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సామల పట్టాభి, మండల అధ్యక్షుడు సమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి సామల చిట్ల శోభారాణి, పాఠశాల ఉపాధ్యాయులు రావుల భాస్కర్‌రావు, ప్రవీణ్‌రెడ్డి, స్వామి, రాజయ్య, పద్మావతి, ప్రభాకర్, దేవేందర్, రోజారాణి, శర్మ, నవమణి, లక్ష్మికోమల, ఫర్హాతునిస, ఎమ్మార్సీ సిబ్బంది యాకయ్య, రమేష్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, జనవరి 5, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం హన్మకొండలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో జగన్నాధపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్నాధపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులు డబుల్‌బెడ్‌రూమ్స్, బ్రిడ్జి నిర్మాణం, మెటల్ రోడ్డు, కల్వార్టు పనులు కావాలని మంత్రి ఎర్రబెల్లిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే మంజూరి కోసం ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంగునూరి అశోక్‌కుమార్, బద్దం రంగారెడ్డి, అనంతుల కృష్ణారెడ్డి, బద్దం వేణుగోపాల్‌రెడ్డి, గూడెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా బిర్రు రాజు

రాయపర్తి, జనవరి 5, ప్రభాతవార్త



యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షునిగా మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన బిర్రు రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిర్రు రాజు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ తరుపున పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందున అధిష్టానం గుర్తించి నన్ను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నియమించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నావంతు కృషి చేస్తానని తెలిపారు. నా నియమకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్‌రావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమకాంత్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్‌అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, వర్ధన్నపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బొక్కల ప్రమోద్ కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్నాధపల్లిలో భారీ అగ్ని ప్రమాధం

రాయపర్తి, జనవరి 5, ప్రభాతవార్త

జగన్నాధపల్లి గ్రామం కొత్తతండాలో అగ్ని ప్రమాధం చోటుచేసుకుంది. పశువుల కోసం వాడే గడ్డి వాములు ప్రమాధవశాత్తు అగ్నిరవ్వ చలరేగి గడ్డివాములు కాలిపోయాయి. ఫైర్ ఇంజన్ సహాయంతో, స్థానికుల సహాయంతో మాటలు అదుపు చేశారు.

## పిఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా వరప్రసాద్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా కేవీఆర్ వరప్రసాద్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిఆర్‌టీయూ మండల సర్వసభ్యసమావేశం ప్రధాన కార్యదర్శి పీ. హెస్టింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీతారాంపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వరప్రసాద్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వరప్రసాద్ మాట్లాడుతూ .. పిఆర్‌టీయూ అధిష్టానం తనతో నమ్మకంగా ఈ పదవిని అప్పగించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం పిఆర్‌టీయూ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి పిఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారంపూడి దశంబాబు, ఎన్నికల అధికారిగా టీ.మోహన్‌బాబు, పర్యవేక్షించగా పలువురు పిఆర్‌టీయూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితులకు ఇండ్లు మంజూరు చేయాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో మణుగూరు, కొత్తగూడెం ప్రధాన రహదారి ప్రక్కన సర్వే నెంబర్ 10 గల ప్రభుత్వ భూమిలో గోదావరి ముంపు వరద బాధితులకు, ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని 144 రోజులు నుండి నిరసన నిరవధిక దీక్షలు చేస్తున్నారు. గురువారం ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పెద్దగోని ఆదిలక్ష్మి, జక్కం కొండలరావు, ముత్యాల సత్యనారాయణ, నిరుపేదల గృహకల్ప సాధన కమిటీ నాయకులు కొండపనేని కృష్ణయ్య, బండ్ల మునెమ్మ పాల్గొన్నారు.

## బిజేపీ డివిజన్ స్థాయి బూత్ కమిటీల సమావేశాన్ని జయప్రదం చేయండి

సారపాక ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం మండల అధ్యక్షుడు సాయి శ్రీను అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జనవరి 7వ తారీకు మణుగూరు స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగే పినపాక నియోజకవర్గం బూత్ కమిటీల అధ్యక్షులు సమావేశం పినపాక నియోజకవర్గం పాలక్ దేవరకొండ బిజెపి సీనియర్ నాయకులు లాలునాయక్ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ బూత్ కమిటీల సమావేశం జరుగుతుందని,కావున నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని బూతులు అధ్యక్షులు సమావేశానికి రావాలని కోరడం జరిగింది. ఈ సమావేశానికి కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సీతారాంనాయక్, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి, పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాస్‌రెడ్డి, మోరంపల్లి బంజర సర్పంచ్, భూక్య దివ్యశ్రీ, బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, భూక్య వెంకట్‌నాయక్, పాలెం రవీందర్‌రెడ్డి, వెలిశెట్టి రామారావు, దుప్పటి సురేష్, బిజ్జం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో బక్కెట్లు, పారిశుద్ధ్య పనిముట్లు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి మోహన్‌రావు (బాలు) ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లో పారిశుద్ధ్య పనుల నిమిత్తం గురువారం పారిశుద్ధ్య సామాగ్రిని పంపిణీ చేశారు. పంచాయతీ పరిధిలో ఉన్న సీఎస్ఐ పాఠశాల, ఎంపీపీఎస్ పాఠశాల, డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి, జడ్.రేగుబల్లి అంగన్‌వాడీ కేంద్రాలలో బక్కెట్లు, చీపుర్లను స్థానిక సర్పంచ్, పాఠశాల సిబ్బందికి అందించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుద్ధ్య పనులకు అవసరమైతే గ్రామపంచాయతీని సంప్రదించాలని ఆయన ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు.



## సీతయ్య, త్రినాధరావులకు ఘనస్వాగతం పలికిన చర్ల బిజేపీ నాయకులు

చర్ల, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన పాలక్‌గా ఎనికైన మహబూబాబాద్ జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు యాప సీతయ్య, భద్రాద్రి కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గొల్లకోటి త్రినాధరావు గురువారం చర్ల విచ్చేసారు. చర్ల బిజెపి మండల నాయకులు పోడియం భరత్ ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు సంతపూరి సురేష్, గూనూరి రమణ, రాష్ట్ర బిజెపి ఎస్టీ మోర్చా నాయకులు చెరుకూరి సతీష్, ఇర్పా సుబ్బారావు, వెంకటేశ్వర్లు, ప్రవీణ్‌కుమార్, స్థానిక బిజెపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక సమస్యలపై యాపా సీతయ్య దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## సిపిఐ డివిజన్ కార్యదర్శిగా రావులపల్లి

చర్ల ప్రభాతవార్త:



సిపిఐ డివిజన్ కార్యదర్శిగా రావులపల్లి రాంప్రసాద్ నియమితులయ్యారు. గురువారం చర్లలో సిపిఐ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరై ప్రసంగించారు. అనంతరం డివిజన్ కార్యదర్శి ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎజెండా ముందుకు సాగుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో తిరిగి పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పోడు సాగుదారులు అందరికీ పట్టాలు ఇవ్వాలని సర్వేల పేరుతో కాలయాపన తగదన్నారు. భద్రాచలంలో ఈ దఫా ఎర్రజెండా ఎగరడం ఖాయం అన్నారు.

# వరంగల్ మహానగర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది

**-ఫాతిమానగర్ దర్గా ఆర్వోబి నిర్మాణానికి 50 కోట్లు మంజూరు**
**- కేంద్ర వాట 32 కోట్లు**




ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
కాపిపేట విజయవాడ రైల్వే లైన్ మధ్య ఎల్సీ నెంబర్ 60 వద్ద రెండు లైన్ల ఆర్వోఈ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలను సేతు బంధన్ పథకం కింద మంజూరుకు అంగీకరించిందని, దీనికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ డిమాండ్ ఏశారు. కేంద్ర ప్రభుత్వం బీఆర్వో నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులను కేటాయించినందుకు కృతజ్ఞతగా గురువారం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో ఫాతిమానగర్ వద్ద నరేంద్రమోడి చిత్రపటానికి బిజెపి శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రజల ఇబ్బందులను పరిష్కరంచడం కొరకు నిరంతరం పాటు పడతారని, మరోసారి స్పష్టమైందని, తెలంగాణ రాష్ట్రంలోని కేసిఆర్ నాయకత్వంలో పనిఏస్తున్న ప్రభుత్వానికి మాటలు తప్ప చేతులు వుండేవని కేంద్రంలోని మోది ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొంటూ కేంద్ర ప్రథకాలను అట్టడుగు స్థాయిలో ప్రజలకు తీసుకెళ్లడంలో అధికార టిఆర్ఎస్ పార్టీ విఫలమైందని ఆరోపించారు. కేసిఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆకాంక్షలు నెరవేర్చకుండా, బీఆర్ఎస్ పేరుతో దేశాన్ని ఉద్దరిస్తామని అనుకోవడం పగటి పూట కలల కనడమే అని, బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలే బొంద పెట్టడానికి సిదనంగా ఉన్నారని అన్నారు. కాజిపేట- హైదరాబాదన ఫాతిమా ఆర్వోబీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ కాలయాపన చేస్తుందని, కనీసం ఇకనైనా ఇక్కడి ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండకుండా వారికి నిజంగా నగర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే నూతనంగా మంజూరైన డబుల్ బెడ్ రోడ్ ఆర్వోబీ నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున రావాల్సిన నిధులను ఇతర ఉత్తర్వులను వెంటనే విడుల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జి డా.విమురళీధర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పాలక గూడూరు నారాయణరెడ్డి, కార్పొరేటర్లు గురుమూర్తి శివకుమార్, గుజ్జుల వసంత, మహేందర్‌రెడ్డి, జిల్లాకి చెందిన బిజెపి నాయకులు దేశిని సదానందంగౌడ్, ఆర్‌పి.జయంత్‌లాల్, కొండి జితేందర్‌రెడ్డి, డాక్టర్ విజయచందర్‌రెడ్డి, డా.అశోక్‌రెడ్డి, కపిల్వాయి రవీందర్, రావుల కిషన్, బైరి శ్రవణ్, చిర్ర నర్సింగ్‌గౌడ్, తోపుచర్ల అర్చన మధుసూదన రావు, చాంద్‌పాషా, జైపాల్‌రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, మాలోతు నానునాయక్, ఓం ప్రకాష్‌అనిశెట్టి రంజిత్, శ్రీకాంత్, నవీన్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గెజిలెడ్ అధికారుల డైరి, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎర్రబెల్లి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను బుదవారం ఉదయం హనుమకొండ జిల్లాలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో పంచయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకం రావు ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో విశిష్ట అతిథులుగా మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడ యం, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వరంగల్ ఎంపి పసునూరి దయాకర్, మేయర్ సుధారాణి, వరంగల్ హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డా.గోపి, రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో మున్నూరు కాపు జర్నలిస్టుల ఘన విజయం



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
ఇటీవల జరిగిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మున్నూరు కాపు జర్నలిస్టులను వరంగల్ ఖమ్మంరోడ్‌లోని రోటరీ క్లబ్‌లో వరంగల్ జిల్లా మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం అధ్వర్యంలో గెలుపొందిన ఉపాధ్యక్షులు యంసాని శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వలిశెట్టి సుధాకర్, కార్యవర్గ సభ్యులు కమటం వేణుగోపాల్, నన్నపునేని భరత్ కుమార్‌లను ఘనంగా సన్మానించి మిఠాయిలను తినిపించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కత్తెరశల కుమారస్వామి మాట్లాడుతూ ఇదేవిధంగా అన్ని రంగాల్లో మున్నూరుకాపులు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఉన్నత పదవులు అధిరోహించి ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు కత్తెరశాల కుమారస్వామి కోశాధికారి బజ్జూరి ప్రభాకర్, సభ్యులు పుప్పాల అనిల్, మైదానం వెంకన్న, ఈద శ్రీనాథ్, పారిజాతం సంతోష్ కుమార్, తోకల అనిల్‌కుమార్, పంచకం నర్సయ్యా, తదితరులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ పరీక్షలలో తొమ్మిదిమంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 5 ప్రభాతవార్త :
కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలలో 9మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇద్దరు ఆదిలాబాద్‌జిల్లాలో ఏడుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

## జిల్లాలో బీజేపికి షాక్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు బీఆర్ఎస్‌లో చేరిక



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ఏఎస్ఎం కళాశాల వద్ద గల తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో 26, 27వ డివిజన్‌లకు సంబంధించిన పలు అంశాలు చేసిన చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు, వార్డుల వారీగా సమస్యల పరిష్కారం, డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ నిర్మాణంపై స్థానిక కార్పోరేటర్ బాలిన సురేష్, చింతాకుల అనిల్ కుమార్, డివిజన్ల అధ్యక్షులు, డివిజన్ల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్లలోని సమస్యలను తెలియపరుచుట వాటిని పరిష్కరించేందుకు తీసుకోవల్సిన చర్యలు, అలాగే డ్రైనేజీలు, సీసీ రోడ్లు ఇతర అంశాలపై క్షేత్రస్థాయిలో చర్చించడంతో పాటు ప్రభుత్వం చేపట్టిన చేపడుతున్న సంక్షేమాభివృద్ధి అనేక పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని డివిజన్ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం కార్పోరేటర్లు చింతాకుల అనిల్, బాలిన సురేష్ రాష్ట్ర నాయకులు సునీల్ అధ్యక్షతన బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ వారి బృందం తూర్పు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారిని ఎమ్మెల్యే నరేందర్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యే నరేందర్ చొరవతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ బాబు, మాజీ కార్పోరేటర్లు, నాయకులు, పాల్గొన్నారు.




## మంత్రి ఎర్రబెల్లికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
నూతన సంవత్సరం పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవీ రంగనాథ్, పోలీస్ అధికారులు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హనుమకొండ ఆర్అడ్‌బి గెస్ట్‌హౌజ్‌లో కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మరింత బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు.

## ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి కూడా చేయూత



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 5 ప్రభాతవార్త :
యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వివిధ అభివృద్ధి, సుందరీకరణ కార్య క్రమాలకు చేయూతనీయాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సంఘం రెడ్డిసుందర్‌రాజ్ యాదవ్‌కి విజ్ఞప్తి చేశారు. గురువారం కూడా కార్యాలయంలో చైర్మన్ సుందరరాజును కలిసి విజ్ఞాపన పత్రం అందచేశారు. కళాశాలలో ఫౌంటైన్స్ పునరుద్ధరణ, ప్రధాన రహదారి వైపు ఉన్న ప్రహరీ గోడకు మరమ్మతులు చేయడానికి సహకరించాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య విజ్ఞప్తి చేశారు. సందర్భంగా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాలలో సుందరీకరణ పనులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య జి.హనుమంతు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ శేషు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా మాచర్ల సదానందం



శాయంపేట, జనవరి 5 ప్రభాతవార్త :
మండలంలోని తహారాపూర్ గ్రామంలోగల పద్మశాలి కులానికిచెందిన మాచర్ల సదానందంను బీసీ సంఘ మండల నాయకులుగా ఎన్నికచేసినట్లు జాతీయ బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బట్టి శ్యాం తెలుపుతూ గురువారం నియామక పత్రాన్ని అందచేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా ఇన్‌చార్జిలను మండల అధ్యక్షులను నియమించడం జరుగుతుందని, అందులో భాగంగా శాయంపేట మండల కమిటీని నియమించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బీసీ నాయకులు దేవరకొండ కొమురయ్య, చింతల భాస్కర్, భగ్గిరవి, రంగు మహేందర్, శంకరాచారి, ఉప్పురాజు, కూరాకుల రవి, ఒగ్గిరాజు, విజయ్ యాదవ్, రాఖీగౌడ్ పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త

పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమించే కార్యకర్త లను ఎల్లప్పుడు కంటికి రెప్పలా కాపాడుకుం టామని బిజెపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ గ్రామం నుండి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు, నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారందరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు అవుతాయ న్నారు. పార్టీ కార్యకర్తలు ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎలాంటి విభేదాలు ఉన్నా పక్కన పెట్టి పార్టీ పటిష్టతకు పాటుపడా లన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలం భిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠాలు చెప్పాల్సిన అవసరాలు వచ్చిందన్నారు. సమిష్టిగా పని చేస్తే నర్సంపేట నియోజకవర్గంలో కాశాయ జెండా ఎగురవేయడం కాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో అమీనాబాద్ మోడల్ పాఠశాల చైర్మన్ మురహరి నిర్మళ విజయ్, విద్యాకమిటి చైర్మన్ ఐతె తిరుపతి, చీరం మల్లేషం, పోతరాజు నర్సయ్య, అన్నస్వామి, ఉరుగొండ వెంకన్న, కొండోజు రమేష్, మంగళగిరి సాంబయ్య, గోవిందు సంపత్ తదితరులు ఉన్నారు.

# మహిళా మత్స్యపారిశ్రామిక సంఘానికి నిధులు మంజూరు



నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

పట్టణంలోని మహిళా మత్స్యపారిశ్రామిక సహకార సంఘానికి రూపాయలు ఐదు లక్షల రివాల్వింగ్ ఫండ్ మంజూరి కావడం హర్షనీయమని చైర్మన్ గుంటి రజిని కిషన్ అన్నారు. గురువారం గుంటి రమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లా డుతూ స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గంగ పుత్ర మహిళల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నిధులు మంజూరి చేయడం సంతోషకర మన్నారు. ఈ నిధులను సక్రమంగా వినియోగిం చుకోవాలని కోరారు. అదేవిధంగా పట్టణ గంగపుత్ర సంఘం భవనాన్ని పూర్తి స్థాయిలో నిర్మించడానికి ఎమ్మెల్యే సహకరిస్తానని చెప్పారన్నారు. ఈ సమావేశంలో గంగ పుత్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుంటి సంజీవ, రావులపల్లి సమ్మయ్య, ఎర్రబోయిన కిషన్, గుంటి కిషన్, బయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పక్షు సంపదను పరిరక్షించుకోవాలి



నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

భూగ్రహం ఉన్న అన్ని జీవుల్లో పక్షులు చాలా అద్భుతమైనవి, అం దమైనవని పక్షుల జాతిని సంరక్షి ంచుకోవాల్సిన బాధ్యత మనంద రిపై ఉందని చాయా సోషల్ సర్వీస్ సంస్థ కార్యదర్శి కోట డేవిడ్ అన్నారు. జాతీయ పక్షిదినోత్స వాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణ శివారులో ఉన్న చిట్టడవు పక్షులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శతాబ్దం చివరి నాటికి 1200ల రకాల పక్షి జాతు లు అంతరిం చిపోయే ప్రమాధం ఉన్నందున అక్రమ వ్యాపారం, వాతావరణ మార్పులను పరిరక్షించా లని అదే విధంగా వాతావరణ సమతౌల్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. పక్షుల ఆవాసాలకు నష్టం కలగకుండా అడవులను పరిరక్షి ంచాలని కోరారు. అదేవిధంగా పక్షులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వివిధ ప్రాంతాలకు వలున వెళ్లి తామ ప్రాణాలు కాపాడుకుంటాయని ఇందులో భాగంగా మన ప్రాంతాలకు వచ్చే పక్షులను రక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మైస వసంత కుమారి, ప్రణవి, బెజ్జంకి ప్రభాకర్, రాధిక, సమత, మౌనిక, లావణ్య, ఉమ ఉన్నారు.

## హత్య నిందితు అరెస్టు

చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త

గెట్టు తగాదా విషయంలో ఓ వ్యక్తి హత్యకు కారకుడైన నిందితున్ని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తోట మహేందర్ తెలిపారు. ఈ నెల 2న మండలంలోని లింగగిరి గ్రామంలో వ్యవసాయ బావి వద్ద గెట్టు తగాదా విషయంలో ఇదే గ్రామానికి చెందిన జంగిలి పెద్ద రాజు, దాసరి మార్కెండేయలు గొడవ పడ్డారన్నారు. గొడవ క్రమేనా పెరుగుతుండటంతో సమస్య పరిష్కారానికి చంపడమే లక్ష్యంగా ఎంచుకున్నాడన్నారు. ఈ క్రమంలో మార్కెండేయ పారతో పెద్ద రాజు తలపై బలంగా కొట్టాడన్నారన్నారు. వెంటనే చనిపోగా పక్కనే ఉన్న బావిలో కాలు జారి పడినట్లు నమ్మబలికాడాన్నారు. దీనిపై నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు ఆదేశాల మేరకు, నెక్కొండ సిఐ హతీరామ్ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేపట్టి నిందితున్ని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరళించడం జరిగిందన్నారు.

## 9 నుండి మండల స్థాయి క్రీడా పోటీలు

చెన్నారావుపేట, జవవరి 5, ప్రభాతవార్త

ఈ నెల 9 నుండి 11 వరకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తు న్నట్లు ఫ్రెండ్స్ యువజన సంఘం బాద్యులు పేర్కొన్నారు. టిఆర్ఎస్ మండల యువ నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డి ఆర్థిక సహకారంతో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ, వాలిబాల్, షెటిట్ క్రీడా పోటీలు ఉంటా యన్నారు.ఇందులో పాల్గొనాల్సిన ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 8 లోపు 7601060654, 8639844682సంప్రదించాలన్నారు.

## కాలనీ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి



నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

పట్టణంలోని పాఖాల సెంటర్ టిఆర్ఎస్ కాలనిలో గుడిసె వాసుల అభివృద్ధికి కృషి చేయాలని కాలనీ వాసులు బుదవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. టిఆర్ఎస్ నాయకుడు స్వర్గీయ నాయిని నర్సయ్య ఆధ్వర్యంలో పాఖాల రోడ్డులో 13 సంవత్సరాల క్రితం గుడిసెలు వేసుకున్నామని ప్రస్తుతం ఈ గుడిసెలలో నివాసం ఉంటున్న మాకు పక్కా ఇల్లు మంజూరి చేసి డ్రైనేజి, పైప్‌లైన్, సీసీ రోడ్లు నిర్మించాలని అదేవిధంగా అర్హులైన దళిత కుటుంబాలకు దళితబందు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మోతె సమ్మయ్య, రజిత, అనిత, అనసూర్య తదితరులు ఉన్నారు.




## సమాజంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర గణనీయమైనది

### -ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త

నర్సంపేటలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో నర్సంపేటకు చెందిన స్వచ్ఛంధ సేవా సంస్థల నిర్వహకులు నర్సంపేట శాసన సభ్యులు అయిన పెద్ది సుదర్శన్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను బహుకరించి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర గణనీయమైనదని కొనియాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు. నర్సంపేట డివిజన్‌లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అంకిత భావంతో నిర్వహిస్తున్నందుకు స్వచ్ఛంద సంస్థల బాధ్యులను అభినందించారు. తన వంతు సహాయ సహకారాలు స్వచ్ఛంద సంస్థలకు ఎల్లప్పుడు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఆర్ సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయ సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకులు కోట డేవిడ్, స్వేచ్ఛ శ్రీ ఫౌండేషన్ నిర్వాహకురాలు మైస వసంత కుమారి తదితర స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయించినందుకు లక్ష రూపాయల జరిమాన



ఖానాపురం, జనవరి 5, ప్రభాతవార్త

అక్రమంగా గుడుంబాను విక్రయించినం దుకు లక్ష రూపాయలు జరిమాన విధించినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బోటుమీదితండాకు చెందిన భూక్య రమేష్ గతంలో గుడుంబా విక్రయించి పట్టుబడగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. తన పద్దతి మార్చు కోకుండా గుడుంబా విక్రయిస్తూ పట్టుబడటంతో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందున లక్ష రూపాయలు జరిమాన విధించినట్లు సీఐ తెలిపారు.

## ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

ఖానాపురం, జనవరి 5, ప్రభాతవార్త

ఛలో హైదరాబాద్ పోస్టర్‌ను ప్రెస్‌క్లబ్ సభ్యులు గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 8న జర్నలిస్టుల రెండో ద్వితీయ మహాసభను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభకు సభ్యులందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొడిశాల సదానందం, స్వామి, ఎర్రబెల్లి విద్యాసాగర్, శ్రీనివాస్, స్వామి, వీరభద్రం, రమేష్, శివ, సతీష్, వెంకన్న, సురేష్‌లతోపాల్గొన్నారు.

# భవన నిర్మాణానికి రూ. 15 లక్షలు

## మంజూరికి ములుగు జడ్పీ చైర్మన్ హామి



**వెంకటాపూర్, జనవరి 5, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని రామంజాపూర్, వెంకటాపూర్, నల్లగుంట గ్రామాలలో మహిళా సంఘాల భవన నిర్మాణాల కోసం గురువారం రోజున ఆయా గ్రామాల మహిళా సంఘాల నాయకురాల్లు జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్యల ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఒక్కొక్క గ్రామానికి రూ. 5 లక్షలు చొప్పున మొత్తం రూ. 15 లక్షలు మహిళా సంఘాల భవనాలకు నిధులు కేటాయించాలని అదే విధంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాగా స్పందించిన జడ్పీ చైర్మన్ భవనాల నిర్మాణాలకు రూ. 15 లక్షలు మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, సర్పంచు జగన్మోహన్ రావు, మహిళా సంఘం నాయకురాలు శెట్టి మంజుల, మంతెన రమాదేవి, బండ్ల నాగ రాణి, ఎండీ. యాకుబీ, దామసాని పద్మ, సరోజన, తోట మాధవి, పుష్ప, నిరోష, ముతుకూరి సరళ, విజయ, బారాస నాయకులు బాదం ప్రవీణ్, గడదాసు సునీల్, తమ్మ మల్లారెడ్డి, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

## క్రీడా దుస్తులు అందించిన ప్రిన్సిపాల్ యాదగిరి

**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జాకారంలో విద్యార్థులకు క్రీడా దుస్తులు పాఠశాల ప్రిన్సిపాల్ యాదగిరి 400 మంది విద్యార్థులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మౌళిక వసతులతో పాటు విద్యార్థికి కావాలసిన ఉచిత, విద్య సామాగ్రితో పాటు విద్యార్థుల్లో బోధన నైపుణ్యాన్ని పెంచుటకు మానసిక సామార్థ్యాన్ని పెంచుట కోసం శారీరక శ్రమ పెంపొందించుటకై విద్యార్థి ఆరోగ్యంగా ఉండడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగానే విద్యార్థులకు కావాల్సిన 400 మంది విద్యార్థులకు ట్రాక్ సూట్లను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి, పిడి రవి, పిఈటి భాస్కర్, సురేష్ బాబు, రాం రెడ్డి, సత్యం, మురళి, రాకేష్, బాలకృష్ణ, రాజు నాయక్, సదయ్య, కురమా స్వామి, వినయ్ కుమార్, వినోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ రావు, ఏసిటి మహేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ సెంటీమెంట్‌తోనే పాగా వేసిన కేసీఆర్



**సంగెం, జనవరి 6, ప్రభాతవార్త** కేవలం తెలంగాణ సెంటీమెంట్‌తోనే తెలంగాణలో కేసీఆర్ పాగ వేయగలిగాడని పర్కాల నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి అన్నారు. సంగెం మండల పరిధిలోని కాట్రపల్లి నల్లబెల్లి గ్రామాల్లో పర్యటించారు. కాట్రపల్లి గ్రామానికి చెందిన బీజేపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి జన్నపురెడ్డి మల్లారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో పాటు నల్లబెల్లి గ్రామానికి చెందిన బుర్రి మరతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వీరి కుటుంబాలను విజయ్ చందర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం అందించారు. మృత కుటుంబాల సభ్యులకు బీజుపి అండగా ఉంటుందని వారికి ఆయన భరోసా కల్పించారు. అనంతరం బీజేపి సంగెం మండల ప్రధాన కార్యదర్శి భూక్య వెంకన్న ఆధ్వర్యంలో నల్లబెల్లి గ్రామంలో నిర్మించిన బీజుపి గద్దెపై జెండా ఆవిష్కరణ గావించి బీజేపి గ్రామశాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ గత ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు అసలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అంటే ఎవరో కూడా తెల్వని పరిస్థితుల్లో కేవళం ఒక్క తెలంగాణ సెంటీమెంట్‌తోనే ప్రత్యేక రాష్ట్రం పేరుతో ప్రజల్లోకి వచ్చాడని అందులో ఉద్యమంలో ప్రాణాలు పోగొట్టుకున్నది పేదింటి ఉద్యమ బిడ్డలైతే పెత్తనం చెలాయించేది దొర కుటుంబమని ఆయన విమర్శించారు. అధికారం చేపట్టుటకోసం కేసీఆర్ ఎన్నో పట్ట కథలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దింపిన కేసీఆర్ ఇక మరో కొత్త ఎత్తుగడతో టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చి మరోసారి ప్రజలను మభ్యపెట్టి మోసం చేయడానికి కేసీఆర్ సిద్ధస్తులయ్యారన్నారు. రాష్ట్రంలో దేశంలో బీఆర్ఎస్ పార్టీని ఇక నమ్మే పరిస్థితిలో లేరని, రాబోయేది మల్లీ బీజేపి పాఊర్ట అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బుట్టి కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, నియోజకవర్గ బీజేపి కన్వీనర్ ముల్కా ప్రసాద్, మండల నాయకులు రంగరాజుకృష్ణా పటేల్, కే. వీరయ్య, ముకుందం, రాజ్‌కుమార్, సాయికుమార్, హెచ్ యాకూబ్, సీహెచ్ బాబు, హెచ్. స్వామి శ్రీనివాస్ బానోతు రెడ్యా నాయక్, ఎం.రాజు, ఎం. రవి, సుదర్శన్, ఇంద్రసేనా తదితరులు పాల్గొన్నారు.

## ఛలో జర్నలిస్టుల పోస్టర్ ఆవిష్కరణ



**చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త** మండల కేంద్రం చెన్నారావుపేటలో హలో జర్నలిస్టు ఛలో హైదరాబాద్‌కు సంబందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ హెచ్ 143 అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈనెల 8న హైదరాబాద్‌లోని పటాన్‌చెరువులో ద్వితీయ మహాసభ వేడుకలు నిర్వహిస్తున్నారు. సీనియర్ పాత్రికేయులు గొడిశాల సదానందం, పొన్నగంటి స్వామి, ఎర్రబెల్లి విద్యాసాగర్, పుల్లూరి శ్రీనివాస్, ఆకారపు స్వామిల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పాత్రికేయులు ఎం.ఎ.వహీద్, బొనగాల రమేష్, ఆకుల అశోక్, దొంతి సుమన్, నర్మెట్ట యాదగిరి, ముత్యం రాజు, కుండె కర్ణాకర్, శంకేశి రంజిత్, మాదాసి రమేష్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపరిష్కారంలో ఎస్టీయు

### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్

### ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఏఎంఓ

**వెంకటాపూర్, జనవరి 5, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయు సంఘం కృషి చేస్తుందని ఎస్టీయు సంఘం జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ అన్నారు. వెంకటాపూర్ జడ్ీ ప్హెచ్ పాఠశాలలో ఎస్టీయు మండల అధ్యక్షులు లకావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్టీయు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, సెక్టోరియల్ అధికారి బద్ధం సుదర్శన్ రెడ్డి, ఎంఈఓ సామల శ్రీనివాస్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి టి. ప్రభాకర్‌లు హాజరై క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారి జగదీష్, జిల్లా కార్యదర్శి చెవుల మహేష్, స్థానిక సర్పంచ్ మేడబోయిన అశోక్, మండల ప్రధానకార్యదర్శి లవనిక, ఉపాధ్యాయులు రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మోడల్ స్కూల్ జెడికి ఎస్టీయు వినతి పత్రం

### ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి

### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్

### ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి సతీష్ కుమార్



**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని పాఠశాలల పరిశీలను విచ్చేసిన మోడల్ స్కూల్ తెలంగాణ జాయింట్ డైరెక్టర్ సరోజిని దేవికి ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శి ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష్ కుమార్‌లు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాటా్లడుతూ మోడల్ స్కూళ ్లలో గత 9 ఏళ్లుగా ప్రమోషన్లు, బదిలీలు లేకుండా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. చాలా ఏళ్లుగా ప్రభుత్వ ఖజానాలో ఉన్న ఉద్యోగుల సిపిఎస్ అమౌంట్లను తిరిగి వారి ఖాతాల్లో జమచేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, హిందీ పిజిటి పోస్టను, అదేవిధంగా విద్యాహక్కు చట్టం ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక టిజిటి నిష్పత్తి లో కొత్తగా టిజిటి పోస్ట లను మంజూరు చేయాలని కోరుతూ ప్రాతినిధ్యం చేశారు. ఈ విషయాలపై జాయింట్ డైరెక్టర్ స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతానని ఆమె తెలిపారు.

## టీఎన్‌జీఓస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులను కలిసిన

### ములుగు జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్ సింగ్

### ములుగు జిల్లా కార్యదర్శి పోలు రాజు



**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :** టీఎన్జీఓస రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ల రాజేందర్, రాయకంటి ప్రతాప్ లున ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, పోలు రాజు మరియు జిల్లా నాయకులు గురువారం హైదరాబాద్ లో కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, కుమారస్వామి, అనంతచారి, సహాయ కార్యదర్శులు గౌస్, మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య, కార్యదర్శి మేఘన, సరిత, శ్రీవాణి, భార్గవి, స్రవంతి, ఇందిర, గోవిందరావుపేట యూనిట్ వాజేడు యూనిట్ అధ్యక్షులు ప్రశాంత్, టిఎన్జీఓస జిల్లా బాధ్యుతలు పాల్గొన్నారు.

# కంటి వెలుగు నిర్వహణకు పక్కా కార్యాచరణ అమలు

**భూపాలపల్లి, జనవరి 05, ప్రభాతవార్త**

జిల్లాలో ప్రజలందరికి కంటి వెలుగు శిభిరాల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించేందుకు రూపోందించిన కార్యాచరణను పకడ్బందిగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లి ఇల్లందు అతిధి గృహంలో కంటి వెలుగు శిభిరాల నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ, కార్యాచరణ సమావేశంను జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో కలసి మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు శిభిరాల్లో ప్రజలందరికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కోరారు. కంటి వెలుగు శిభిరాలు మండల కేంద్రంలో నిర్వహించాలని, సాయంత్రం సమయంలో మరో గంట పాటు పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పెద్ద ఎత్తున కంటీ పరీక్షలు నిర్వహించి పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసిఆర్ ఈ కంటి వెలుగును అమలు చేస్తున్నారని అన్నారు. 100 పని దినాల వ్యవదిలో శిభిరాలను నిర్వహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలను పంపిణీ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్

### అవసరమైన వారికి కళ్లద్దాలు
### ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గోనాలి
### మంత్రి సత్యవతి రాథోడ్

మాట్లాడుతూ జిల్లాలో గల 241 గ్రామాల్లో 391 ఆవాసాలు, మున్సిపాలిటిలోని 30 వార్డులలో కంటి పరీక్షలు నిర్వహించుటకు 25 బృందాలను సిద్ధం చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగం విషయంలో అత్యంత శ్రద్ద కనబరచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తుందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గర్బిణీలకు కేసిఆర్ న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేయగా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ డి శ్రీరాం పాల్గోన్నారు.





# కంటి వెలుగు రెండును కలిసికట్టుగా విజయవంతం చేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని కలికిసట్టుగా టీమ్ వర్క్‌గా పని చేసి విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ అంధత్వ నివారణ లక్ష్యంగా చేపట్టిన కంటివెలుగు రెండు కార్యక్రమంలో భాగంగా వరంగల్, హనుమకొండ జిల్లాల సన్నద్దత సమావేశం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధ్యక్షతన నేడు హనుమకొండ కలెక్టర్ల కార్యాలయంలో ప్రారంభమైంది. సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాటలు కంటి వెలుగు కార్యక్రమం గురించి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుతో ఇటీవలే హైదరాబాద్‌లో వీడియో కాన్ఫరెన్స్ పెట్టారు. నేను కూడా అక్కడ పాల్గొన్నారు. సీఎం కేసిఆర్ దీనిని పట్టుదలతో చేస్తున్నారు. మొదటి దశ కార్యక్రమం బాగా సక్సెస్ అయ్యింది. పెన్షన్లకు వచ్చిన రెస్పాన్స్ కంటి పెద్ద ఎత్తున దీనికి వస్తుంది. ఇది మంచి కార్యక్రమం దేశంలో మన దగ్గర ఉన్న తప్పకుండా చేయడం లేదన్నారు. సీఎం కేసిఆర్ ప్రత్యేక శ్రద్ద తీసుకొని డాక్టర్లను నియమించి దీనిని చేస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు, అదికారులు సమన్వయము చేసుకొని ప్రతి గ్రామంలో చేయాలని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. క్యాంపులను సక్సెస్ చేయాలన్నారు. గ్రామ, మండల సమావేశాలు, ఎంపిపిలు, అదికారులు కలిసి ఏర్పాటు చేసి ఏ రోజు ఎక్కడ కార్యక్రమం చేస్తారు. ఎవరు దేనికి బాధ్యత వహించాలి అని సమన్వయం చేసుకోవాలన్నారు. ఇది ప్రభుత్వ ఒపథకం దీనిని విజయవంతం చేయాలన్నారు. గ్రామ సర్పంచ్ కార్యదర్శి, సఫాయి, కార్మికులు అంతా క్యాంప్

### టీమ్ వర్క్‌గా పని చేయాలి
### ప్రతి ప్రజాప్రతినిధి భాగస్వామ్యం చేయాలి
### దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలి
### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రోజు అక్కడే ఉండాలన్నారు. అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మేయర్ గుండు సుధారాణి, ఎంపి పసునూరి దయాకర్, జడ్పి చైర్మన్ సుధీర్‌కుమార్, జడ్పిచైర్ పర్సన్ గండ్ర జ్యోతి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, ఒడితెల సతీష్, అరూరి రమేష్, రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, నర్సంపేట జడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, కలెక్టర్లు రాజీవ్‌గాంధీ హనుమంతు, ఎన్.గోపి, జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు స్థానిక సంస్థల ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.





# మిర్చి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త**

మిర్చి పంటలకు కొత్త రకం తామెర పురుగులు ఆశించి పంట నాశనం అవుతుండటంతో సైంటిస్టులు డాక్టర్ శ్రీదేవి, వెంకటరమణ, శ్రీధర్, బెంగుళూరు నుంచి వచ్చి ప్రతిభ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న మిర్చి తోటలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చిపంటలకు కొత్త రకం తామెర పురుగు ప్రతి సంవత్సరంతో పాటు ఈ సంవత్సరం కూడా వ్యాపించిందన్నారు. వాతావరణంలో ఉన్న పురుగుల జాతులకు బిన్నంగా ఈ పురుగు ఈశాన్య రుతు పవనాల వల్ల వర్షాపాత సమయంలో అధికంగా ఆశిస్తుందన్నారు. ఈ పురుగు రాకుండా ఉండాలంటే పంటల సీజన్‌ను ముందుకు తీసుకెళ్లడం ద్వారా పూత సమయంలో పురుగు ఆశించకుండా కాపాడుకోవచ్చన్నారు. పురుగును తట్టుకునే రకాలను ఎంచుకోవాలన్నారు. పురుగును నివారించడం కోసం ముందు జాగ్రత్త చర్యగా సస్యరక్షణ చేపట్టాలని ముఖ్యంగా ఎకరాకు 40 నుంచి 50 నీలి జిగురు అట్టలను ఏర్పాటు చేయాలని ఇంకా పలు రకాల పద్ధతులను ఆశ్రయించి పురుగులను నివారిస్తే పంటకు చేతికి వచ్చే పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో పాటు ప్రతిభ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గిరగాని సుదర్శన్‌గౌడ్, జిల్లా ఉద్యానవన డిప్యూటి డైరెక్టర్ వేణుగోపాల్, ఇతర అధికారులు, ఆర్. శ్రీనివాసరావు, తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్‌యం మేళాలో జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలలు

**కాటారం, జనవరి 5, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని వివిధ పాఠశాలలు టిఎల్‌యం మేళాలో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగులో ఆదివారంపేట, మద్దులపల్లి, చిదినేపల్లి, కాటారం, ఎంపియుస్ విలాసాగర్, ఆంగ్లములో ఎంపిపిఎస్ దామెరకుంట(ఎస్సీ), దేవరాంపల్లి, చిదినేపల్లి, దస్తగిరిపల్లి, మద్దులపల్లి, మ్యాథ్స్‌లో చిదినేపల్లి, ఆదివారంపేట, చింతకాని, కాటారం, ఎంపియుపిఎస్ విలాసాగర్, ఈవిఎస్‌లో కొత్తపల్లి, ఆదివారంపేట, అల్లిపూర్, సుందరాజ్‌పేట, మర్రిపెల్లి పాఠశాలలు ఎంపికైనట్లు ప్రకటించారు.

# 'మల్లన్న' హుండీ లెక్కింపు

**ఐనవోలు,జనవరి05,ప్రభాతవార్త**

ఐలోని మల్లికార్జునస్వామి ఆలయంలో దేవాదాయశాఖ పరిశీలకులు అనిల్‌కుమార్, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మహబూబాబాద్ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులతో గురువారం హుండీ లెక్కింపు చేపట్టారు. తేదీ 30.08.2022 నుండి 05.01.2023 వరకు భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కల రూపంలో వివిధ టికెట్లతో పాటు హుండీలలో చెల్లించుకున్న కానుకలు 126 రోజులకుగాను రూ.86,03,502ల నగదు లభించగా మిశ్రమం, వెండి, బంగారం తిరిగి హుండీలో వేశారు. కార్యక్రమంలో ఎస్సై గుగులోతు వెంకన్న,లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకులంలో అడ్మిషన్ల దరఖాస్తులకు ఆహ్వానం

**ఐనవోలు,జనవరి05,ప్రభాతవార్త**

పున్నేలు క్రాస్ రోడ్డు సమీపంలో గల వర్దన్నపేట మైనార్టీ బాలుర పాఠశాల,కళాశాలలో 2023-24 విదా ్య సంవత్సరంకుగాను 5వ తరగతి,ఇంటర్ ఫస్ట్ ఇయర్ అడ్మి షన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వికాస్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 5వ తరగతిలో మైనార్టీలకు 60సీట్లు, బిసీలకు 10సీట్లు, ఎస్సీలకు 5సీట్లు, ఎస్టీలకు 3సీట్లు, ఓసీలకు 2సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం హెచ్ఈసి, సిఈసి, గ్రూపులు కలిపి మైనార్టీలకు 60సీట్లు, బిసీలకు 10సీట్లు, ఎస్సీలకు 5సీట్లు, ఎసీ ్టలకు 3సీట్లు, ఓసీలకు 2సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు.అలాగే బ్యాక్‌లాగ్‌లో ముస్లిమ్ మైనార్టీలకు 6వ తరగతిలో 18సీట్లు, 7వ తరగతిలో 11సీట్లు, 8వ తరగతిలో 4 సీట్లు మిగిలి ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 7995057982, 9866657907, 8919542338 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# ముఖ్యమంత్రి కేసిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చీఫ్‌విప్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ముఖ్యమంత్రి కేసిఆర్‌ని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అదేవిధంగా వరంగల్ పశ్చిమన నియోజకవర్గంలో చేపట్టి అభివృద్ధి పనులపై చర్చించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాలని విన్నవించడంతో నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడు సహకారం అందిస్తానని తెలుపుతూ సానుకూలంగా స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తకోండ వాసి కి ఆర్టీసీ ఎండి ప్రశంస పత్రం అందజేత

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి :**

కోత్తకొండ గ్రామస్తుడైన ఎర్రబెల్లి లింగారెడ్డికి ఉత్తమ సేవ ప్రశంస పత్రం ఆర్టీసీ ఎండి సజ్జినార్ అందజేశారు. బుధవారం రోజున హైదరాబాద్ బస్సు భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ వన్ లో విశిష్ట సేవలు సంస్ద ప్రతిష్ట కోసం సేవ నిరతిలో ఎక్స్మామెయిల్ దిశలో ఆదర్శంగా నిలవడంతో మరింత కృషి చేసి రానున్న రోజుల్లో సంస్ద ప్రతిష్ట ను పెంచడానికి స్ఫూర్తిగా నిలిచినందుకు ఎండి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నట్టు లింగారెడ్డి తెలియజేశారు.

వరంగల్ వార్త

# రాబోయే ఎన్నికల యుద్ధానికి సిద్ధం ఉండాలి

## దేశవ్యాప్తంగా కెసిఆర్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి
## ఎమ్మెల్యే సతీష్ బాబు, జడ్పి చైర్మన్ సుధీర్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 5:** రాబోయే ఎన్నికల యుద్ధానికి కార్యకర్తలు సిద్ధం కావాలని భారత దేశంలో ప్రధాన మంత్రిగా కేసీఆర్ ని గెలిపించుకొని రైతు రాజ్యం తెచ్చుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని కొత్తకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన బి.ఆర్.ఎస్ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం టి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అతిథిగా ఎమ్మెల్యే సతీష్ జెడ్పి చైర్మన్ సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలంగాణ అభివృద్ధిని చూసి దేశంలోని రాష్ట్రాలు బి.ఆర్.ఎస్ పార్టీని కోరుకుంటున్నాయని అన్నారు. దేశంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ప్రపంచంలో ఉక్కడా లేని విధంగా గుంట భూమి ఉన్న రైతు భీమా అచ్చి రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అన్నారు.రైతు చనిపోయిన పది రోజుల్లోపు భీమా వర్తించేలా రైతు కుటుంబానికి అండగా నిలుస్తుంది అన్నారు. మోడీ కి ధీటైన నాయకుడు కేసీఆర్ మాత్రమే అని కార్యకర్తలు సమిష్టి కృషి చేసి బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం జెడ్పిచైర్మన్ సుధీర్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ ను దేశ వ్యాప్తంగా కేసీఆర్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని కేసీఆర్ ను ప్రధాన మంత్రిగా చూస్తామని జోశ్యం చెప్పాడు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవి ఎంపిపి జక్కుల అనిత రమేష్ జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్, కోఆప్షన్ సభ్యుల జిల్లా అధ్యక్షులు షరీపుద్దీన్, మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ లాజరస్, ఎర్రబెల్లి సర్పంచ్, రాజకుమార్ రైతు సమ న్వయ సమితి కోఆర్డినేటర్ దార్న శ్రీనివాస్, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమరయ్య, మాణిక్యపూరి సర్పంచ్ వేల్పుల రవి, చంటయ్య పల్లి సర్పంచ్ ఓడెలు, రత్నగిరి సర్పంచ్ , వంగ సురేష్ కొత్త కొండ సర్పంచ్, దూదల ప్రమీల సంపత్ కొత్తకొండ ఎంపిటిసి రాజమణి శ్రీనివాస్ కొత్త పల్లి సర్పంచ్ హేమలత మధు సూధన్ తదితర గ్రామాల యువ జన కార్యకర్తలు గ్రామ పార్టీ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు.పాల్గొన్నారు.

# శ్రామిక రత్న అవార్డ్ గ్రహీత కు ఘన సన్మానం

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 5:** బిఎన్ఆర్కెఎస్ కార్మిక సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రామిక రత్న అవార్డ్ గ్రహీత మహ్మద్ అజిముద్దీన్ ను తను పుట్టిన ఊరు నారాయణగిరి గ్రామ కార్మికులు,తన తో కలసిపని చేసిన కార్మికులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాలో ఒకడు కార్మికుల పక్షాన నిలబడి ప్రభుత్వ పథకాల కోసం, కార్మిక కుటుంబాల బాధల విముక్తి కోసం నిరంతరం పోరు చేస్తున్న మహ్మద్ అజిముద్దీన్ ను తల్లి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహజన సాహిత్య అకాడమీ అధినేత కామల్ల అయిలన్న ప్రముఖుల చేతుల మీదిగా శ్రామిక రత్న అవార్డ్ అందివ్వడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అజిముద్దీన్ సంతోషం తెలుపుతూ నాకు కృషి చేస్తున్న, వెన్ను తట్టి నడుపుతున్న కార్మికులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర కార్యదర్శి హన్మకొండ ఇంచార్జి పంకెర్ల కుమారస్వామి గ్రామ అధ్యక్షుడు అప్పని సంతోష్, ఉపాధ్యాక్షుడు గొడుగు రమేష్, బాషా, ప్రశాంత్, శ్రీనివాస్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరికి అందుబాటులో లేబర్ అడ్డా



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 5:** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం కరీమాబాద్ ఏరియా ప్రాంతం పూలరంగయ్య కల్లు దుకాణం రోడ్డు చిన్న బ్రిడ్జి దగ్గరకు ట్రాఫిక్ పోలీస్ నిబంధనల దృష్ట్యా రామన్నపేట బట్టల బజార్ లోని లేబర్ అడ్డాను బి.ఎన్.ఆర్.కె.ఎస్ జిల్లా నాయకుల సహకారంతో మార్చడం జరిగినది అని ఈ కార్యక్రమానికి వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జీ కుసుమ సతీష్ బాబు హాజరై కొబ్బరికాయ కొట్టి అడ్డా ప్రారంభించారని బిఎన్ఆర్కెఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ కార్మికులకు నావంతు సహాయ సహకారాలు అందిస్తానని, కార్మికులందరూ కలిసి మెలిసి నడుచుకుంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అడ్డా కోసం అన్ని విధాల సహకారం అందించిన వరంగల్ ట్రాఫిక్ సిఐ బాబులాల్, ఎస్ఐ డేవిడ్, కార్మిక నాయకులు మల్లం రమేష్ పటేల్, అన్ని విధాల శ్రమ తీసుకొని అడ్డా కోసం ముఖ్య పాత్ర వహించిన అందుగుల శ్రీనివాస్ లకు తిప్పని మహేందర్, రాంబాబు మేస్త్రి, మహేష్ మేస్త్రి, వడ్డెరి రవి కార్మికులందరికి కృతజ్ఞతలు తెలిపుతూ మేస్త్రిలు, కూలీలు, గుత్తేదారులు అడ్డాకు సహకరించాలని తెలియజేశారు.

## మేయర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పోరేటర్లు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

నూతన ఆంగ్ల సంవత్సరంను పురస్కరించుకొని గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, మహిళా కార్పోరేటర్‌లు ఏర్పాటు చేసిన కేక్‌ను నగర మేయర్ గుండు సుధారాణి కట్ చేసి కార్పోరేటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్లు మేయర్‌కు కేక్ తినిపించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మేయర్‌కు కార్పోరేటర్లు పూల మొక్కలు, బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు గుంటి రజిత, ఆవాల రాధిక రెడ్డి, మానస, జక్కుల రజిత, విజయశ్రీ, రజాలి, గుండు చందన, జన్ను శిభారాణి, గుజ్జుల వసంత అరుణ విక్టర్ దేవరకొండ విజయలక్ష్మి, మునిగాల సరోజన, చీకటి శారద, గుగులోతు దివ్యరాణి, మరుపల్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు జర్నలిస్టులకు సన్మానం



**ఖిల్లా వరంగల్, జనవరి 05, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో మున్నూరు కాపు జర్నలిస్టులు ఘన విజయం సాధించారు. గురువారం వరంగల్, ఖమ్మం రోడ్డులోని రోటరీ క్లబ్‌లో వరంగల్ జిల్లా మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు యంసాని శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వలిశెట్టి సుధాకర్, కార్యవర్గ సభ్యులు కమటం వేణుగోపాల్, నన్నపునేని భరత కుమార్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు కత్తెరసాల కుమార స్వామి, కోశాధికారి బజ్జూరి ప్రభాకర్, సభ్యులు పుప్పాల అనిల్, మైదానం వెంకన్న, పారిజాతం సంతోష్ కుమార్, అనిల్ కుమార్,నరసయ్య, పాల్గొన్నారు.

## వైద్య అధికారి అభినంద సభలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 5:** మేజర్ గ్రామపంచాయితీ ముల్కనూర్ లో వైద్య అధికారి అభినందన సభలో ఎమ్మెల్యే సతీష్ బాబు పాల్గొన్నారు. గురువారం రోజున మేజర్ గ్రామపంచాయితీ ముల్కనూర్ గ్రామసర్పంచ్ మాడుగుల కొమురయ్య భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హోమియోపతి వైద్యాధికారి గీతా రాణి పదోన్నతి పై బదిలీ వెళ్లగా సన్మాన అభినందన సభ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీష్ విశిష్ట అతిథిగా జడ్పిచైర్మన్ సుధీర్ పాల్గొన్నారు. వైద్యాధికారి దంపతులను సన్మానించిన అనంతరం ఎమ్మెల్యే సతీష్ మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో విస్తృత సేవలు ప్రజలకు అందించడం మరవలేనని కొనియాడారు. జడ్పిచైర్మన్ సుధీర్ మాట్లాడుతూ గత 11సంవత్సరాల నుండి భీమదేవరపల్లి మండల పరిధిలోని గ్రామాలే కాకుండా హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల నుండి హోమియోపతి ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేష్, జెడ్పిటిసి వంగ రవి, ఎంపిడిఓ ఎల్.భాస్కర్, జిల్లా కోఆప్షన్‌సభ్యుల అధ్యక్షులు షరీపుద్దీన్ మండల ఎంపిటిసిల జిల్లా అధ్యక్షులు మండల సురేందర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మారుపాటి మహేందర్ రెడ్డి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాజు రెడ్డి మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ లాజరస్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు నష్టం చేస్తున్న ప్రభుత్వ విధానాలు

**హసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 5:** రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన ఈ వెంట్స్‌లో పాత పద్ధతిలో నిర్వహించకుండా కొత్త పద్ధతిలో నిర్వహించడం వల్ల చాలా మంది నిరుద్యోగులు నష్ట పోయారని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ అన్నారు. ఎర్రగట్టు గుట్టలో నిర్వహించిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతు మల్టిపుల్ ప్రశ్నలకు సంబంధించి హైకోర్టు ఆర్డర్‌ను అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని, ప్రిలిం పరీక్షల్లో తప్పుగా వచ్చిన ప్రశ్నలకు మార్కులు కలపాలని, హైకోర్టు ఆర్డర్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఉద్యోగాల ప్రకటనలు ఇస్తూనే అనేక ఆంక్షలు పెడుతుందని, దీంతో అర్హులైన వారు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వ విధానాలు నష్టం చేసేలా ఉన్నాయని, డిమాండ్ చేశారు. సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు గొల్లపల్లి మౌనిక, పోతరాజు కరుణ, లోకిని రమేష్, గోల్కొండ శివకుమార్, దుండి సురేష్, కూరాకుల హరికృష్ణ, మానుపాటి సంతోష్‌లోకిని చందు, లోకిని దశరథం, సముద్రాల రాజు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**పోచమ్మమైదాన్, జనవరి 5, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని తూర్పు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండె నవీన్ గుప్తా పేరుమీద రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు చింతాకుల అనిల్ సురేష్ జోషి, బాలిన సురేష్, జెడ్‌ఆర్‌సిసి మెంబర్, బీఆర్ఎస్ నేత చింతాకుల సునీల్, ముఖ్య నాయకులు కూచన క్రాంతి, కొలిపాక శ్రీనాథ్, తాటికొండ రాము, రాచర్ల జగన్, దొమ్మటి సంతోష్ గౌడ్, దయాసాగర్, ఈశ్వర్, పెద్ద ఎత్తున 28వ డివిజన్ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్‌పై కలెక్టర్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ**
జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో ఆయిల్‌ఫామింగ్‌పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 351మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని జిల్లా లక్ష్యం ఎకరాలనీ ఈ వారంలో ఎకరాలు లక్ష్యం పూర్తి చేయాలన్నారు. మిగిలిన రైతులు వెంటనే డీడీలు చెల్లించేందుకు సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకుని మిగిలిన లక్ష్యం వెంటనే పూర్తి చేయాలన్నారు. మరింత సమాచారం రైతులకు చేరే విధంగా వారికి అవగాహన కల్పించాల న్నారు. మైక్రో ఇరిగేషన్ పరికరాల కంపెనీ ప్రతినిధులు హార్టికల్చర్ అధికా రులు, వ్యవసాయ అధికా రులు సమన్వయంతో కలిసి పనిచేయా లని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్‌ఫామ్ పంట సాగుకు గాను మొక్కలకు, ఎరువు లకు అంతర పంటల సాగుకు మొదటి నాలుగు సంవత్సరాల రూపాయలు ఒక ఎకరానికి రాయితీ లు ఇవ్వబడు



తుందని, అలాగే ఆయిల్‌ఫామ్ సాగుకు గాను అవసరమయ్యే బిందుసేద్యం పరికరాలకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈస మీక్ష సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి కెఆర్.లత, ఆయిల ఫెడ్ ఇన్‌చార్జి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, ఏడీఏ పరుశరాం, మండల వ్యవసాయ అధికారులు మైక్రో ఇరిగేషన్ బిందు సేకరణ పరికరాల కంపెనీ పాల్గొన్నారు.

# బాలకార్మికులు లేని సమాజంగా తీర్చిదిద్దాలి

## -రాష్ట్ర బాలలహక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి

**జనగామ టౌన్, జనవరి5 ప్రభాతవార్త :**
బాలకార్మికులు లేని సమాజంగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి సూచించారు. మహిళ పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల శాఖ, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కులు కమిషన్ ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్‌లకు, ఎంపీపీలకు గ్రామ బాలల పరక్షణ కమిటీ మీద శిక్షణ కార్యక్రమం జనగామ పట్టణంలోని ఉషోదయ ఫంక్షన్‌హాల్‌లో డీడబ్ల్యువో జయంతి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు శోభారాణి, బృందాదర్ హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా బచ్చన్ బచావో ఆందోళన్ స్టేట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు విలేజ్ లెవల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీస్ రోల్స్ అండ్ రెస్పాన్సిబులిటీస్, బాలల హక్కుల పైన అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిసన్ మెంబర్ శోభారాణి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న బాలల రక్షణ, పరిరక్షణ బాధ్యత గ్రామ సర్పంచ్ చూడాలని, అదేవిధంగా బాల్యవివాహాలను అరికట్టాలని, బాలకార్మికులు లేని సమాజంగా తీర్చిదిద్దాలని తెలిపారు. జనగామ జిల్లా ఆర్డీవో సిహెచ్.మధుమోహన్ మాట్లాడుతూ చట్టాలు ఉన్నాయి కానీ అమలు కావాలని, ఎందుకంటే విలేజ్‌స్థాయి నుంచి అవగాహన ఉంటే పిల్లలు సరైన దారిలో వారికి రక్షణ, సంరక్షణ ఇవ్వడానికి విలేజ్ లెవల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందుకోసం మనం బాధ్యత మీద వారికి రక్షణ, సంరక్షణ కల్పించాలని తెలిపారు. జనగామ జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ బాలలు ఆపదలో ఉంటే వారికి రక్షణ, సంరక్షణ కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా బాల్యవివాహాలను కూడా అరికట్టడం జరుగుతుందని, బాలకార్మికులు లేకుండా అందరి సమన్వయంతో కృషిచేస్తున్నామన్నారు. అనంతరం బాలల పరిరక్షణ కమిటీలకు సంబంధించిన పుస్తకాలు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిన్ మెంబర్ శోభారాణి, బృందాదర్ అధికారలుతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య, మెంబర్స్ కవిత, శ్రీలత, సీఈవో వసంత, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, లేబర్ ఆఫీసర్ కుమారస్వామి, డీఈవో రాము, ఎమ్మార్వో రవీందర్, సీడీపీవోలు, ఫ్లోరెన్స్, రమాదేవి, ఏసీడీపీవోలు విజయలక్ష్మి, విక్టోరియా, అధికారులు, ఐసీపీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నాగేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యేరాజయ్య



**లింగాలఘణపురం, జనవరి5 ప్రభాతవార్త :**
మండలంలోని మాణిక్యాపురం గ్రామంలో గ్రామపంచాయతీ వార్డుసభ్యులు రాగం నాగేష్ సోదరుడు రాగం కిష్టయ్య ఇటీవల మరణించినందున ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాణిక్యాపురం గ్రామంలో రాగం నగేష్ నివాసాన్ని సందర్శించి కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో లింగాలఘణపురం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్ల మండల అధ్యక్షునిగా మంచోజు లక్ష్మీనారాయణ



**రఘునాథపల్లి, జనవరి5 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండల ఆర్ఎంపీ పీఎంపీ డాక్టర్ల నూతన కమిటీని గురువారం ఎల్ఎల్‌బి గార్డెన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు పసునూరి సత్యనారాయణ పాల్గొని గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర సేవ చేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. నూతన మండల అధ్యక్షుడిగా మంచోజు లక్ష్మీనారాయణను మండల ప్రధాన కార్యదర్శిగా పెంట సుమన్, కోశాధికారిగా రంగు నర్సింహులు, ప్రచార కార్యదర్శిగా ఎండి.ఖాజాపాషా, గౌరవ అధ్యక్షులుగా మడిపోజు యాదగిరిలను ఎన్నుకోవడం జరిగింది.

# డాక్టర్ శివకుమార్‌కు సన్మానం

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి5 ప్రభాతవార్త :**
సూపర్ స్పెషల్ న్యూరోసర్జన్‌గా సీటుసాధించిన డాక్టర్ కొలిపాక శివకుమార్‌ను స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని సంతోషి క్లినిక్ డయాగ్నస్టిక్స్ వద్ద నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కొలిపాక వేణు అధ్యక్షతన సంఘ సభ్యులు శాలువాతో సన్మానించి అభినందించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జనగామ



జిల్లా గౌరవ అధ్యక్షుడు కొలిపాక సతీష్ మాట్లాడుతూ నిరుపేద నాయిబ్రాహ్మణ కుటుంబమైన కొలిపాక ఐలోని-లలిత దంపతుల కుమారుడైన శివకుమార్ ఎంఎస్ జనరల్ సర్జన్‌చేసి ప్రస్తుతం కిమ్స్ హాస్పటల్‌లో సూపర్‌స్పెషల్ న్యూరో సర్జన్‌గా సీటు సాధించడం గర్వంగా ఉందన్నారు. సంఘం గ్రామ అధ్యక్షుడు కొలిపాక సతీష్, నరేష్, వెంకటేష్, శంకర్, క్రాంతికుమార్, రంజిత్ పాల్గొన్నారు.

## జనగామ వార్త

# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి5 ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్ అధ్యక్షతన మండలంలోని సముద్రాల, రంగరాయిగూడెం గ్రామాలలో క్లస్టర్ ఇన్‌చార్జిలు, తోట వెంకన్న,గుండెమల్లేశ్, పడిశాల వెంకటేశ్, డా.శ్రీను, బొంకూరి మహేష్, ధైదా లెనిన్‌లతో సమావేశం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ సమావేవంలో మండల అధ్యక్షులు గణేష్, క్లస్టర్ ఇన్‌చార్జి వెంకన్న మాట్లాడుతూ కార్యకర్తలను కాపాడుకునేబాధ్యత పార్టీపై ఉందని, ప్రతీ రైతుకు రైతుబంధు, రైతుబీమా ఇచ్చి ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. పార్టీ కార్యకర్త దురదృష్టవశాత్తు మృతిచెందితే పార్టీ సభ్యత్వం ఉన్నట్లయితే రెండులక్షలు బీమా ఇచ్చి వారి కుటుంబానికి అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారంచేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నెలమంచ శైలజ అజయ్‌రెడ్డి, పడిశాల సుగుణ వెంకటేశ్, ఉపసర్పంచ్ ఇమ్మడి ప్రసాద్, వార్డుసభ్యులు శ్రీను, రాజు, తాడెంరాజు, తాటికొండ కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు వీరగోని రాజు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం చేయాలి




**జఫర్‌గడ్, జనవరి5 ప్రభాతవార్త :**
వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వాలు సమనరగ చట్టం చేయాలని బీకెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ అన్నారు. గురువారం జఫర్‌గడ్ మండలం తీగారం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేదానికి కుట్రలు పన్నుతుందని అన్నారు. ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రచేసి కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడం, అర్హులైన వారికి జాబ్‌కార్డులు ఇవ్వకపోవడం ఇందులో భాగమేనని ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తెచినచంది కమ్యునిస్టు పార్టీలేనని అన్నారు. అర్హులైన కూలీలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాల సాగుభూమి ఇవ్వాలని, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లు, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపెద్ద మైసయ్య, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని వెంకట్‌రెడ్డి, రైతుసంఘం నాయకులు యాకూబ్‌పాషా, గ్రామనాయకులు అల్వాం బుచ్చయ్య పాల్గొన్నారు.

# బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం

**బచ్చన్నపేట, జనవరి5 ప్రభాతవార్త :**
నియోజకవర్గాల్లో బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశాల్లో భాగంగా బచ్చన్నపేట మండల అధ్యక్షులు సంది సోమిరెడ్డి అధ్యక్షతన జరిగిన సన్నాహక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ నియోజకవర్గ ప్రభారి, బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బల్ల శ్రీనివాస్, శ్రీనివాస్, ఎలికట్టె మహేందర్, ఈర్లనవీన్‌కుమార్, జయంతి విజయ్‌కుమార్, నీల రమేష్, ముక్కెర కరుణాకర్‌రెడ్డి, జూకంటి గణేష్, బంగారు మహేష్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**లక్ష్మీదేవిపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:** పాత పాల్వంచ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో ఎమ్మెల్యేతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధులను ఎంపీటీసీలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీల సమస్యలపై విన్నవించారు. ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ, ఎంపీటీసీలు తరాల రాంమూర్తి, భూక్యా స్వాతి, శకుంతల, వాణి తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**మల్హర్‌రావు, జనవరి 5, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో గురువారం కొయ్యూరు పోలీసులు, కళశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈకార్యక్మంలో ఎస్ఐ వి.నరేష్, ఏఎస్ఐ కుమారస్వామి, పోలీసు సిబ్బంది రమేష్, సౌజన్య, రోజా, కళశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు ఘన సన్మానం

**కాటారం, జనవరి 5, ప్రభాతవార్త**



కాటారం ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తరపున గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కాటారం మండలకేంద్రంలోని తమ్మనకుంటను మిని స్టేడియం కోసం ప్రొసిడింగ్స్ చ్చిన కలెక్టర్‌కు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. గ్రౌండ్ అభివృద్ధికి కావాలసిన మరిన్నీ నిధులు కేటాయించాలని స్టేడియం గ్రూప్ సభ్యులు కలెక్టర్‌ను కోరారు. సన్మాన కార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, కొట్టె సతీష్, చీమల రాజు, జనగామ కరుణాకర్ రావు, మహేష్ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పాలిటెక్నిక్ డిస్ట్రిక్ట్ ఇంటర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

**చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:** జిల్లాస్థాయి అంతర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను గురువారం కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్ నాగముని నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలను కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల నుంచిగౌరవ వందనం స్వీకరించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని కలిగిస్తాయన్నారు. కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుంచి 8 పాలిటెక్నిక్ కళాశాలలు ఈ గేమ్స్‌లో పాల్గొన్నారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌కు సంబంధించిన ఈవెంట్స్ అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలను నిర్వహించారు.



తొలిరోజు పోటీల్లో గెలుపొందిన టీములకు శుక్రవారం ఫైనల్స్ పోటీలు ఉంటాయన్నారు. మొదటి, రెండవ స్థానాలు సాధించిన అభ్యర్థులు రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డీవైజీఎం హరినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## వంద మొక్కలు నాటిన సర్పంచ్

**పాల్వంచ రూరల్, జనవరి 5 - ప్రభాతవార్త:**



మండలంలోని దంతెలబోర ఎస్సీ కాలనీ పంచాయతీలో సర్పంచ్ గద్దల రమేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని వార్డుల్లో గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం వంద మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, ఎఫ్ఏ శంకర్, ఉప సర్పంచ్ వెంకట నర్సమ్మ, వార్డు సభ్యులు తాళ్ల శ్రీలత, కో ఆప్షన్ సభ్యురాలు లక్ష్మీదేవి, పూర్ణ, వెంకటేష్, వెంకటయ్య, బాబు పాల్గొన్నారు.

## నాకు తెలియకుండానే పట్టాభూమిలో క్రీడా మైదానం ఏర్పాటు చేశారు

### -పోలీసులకు ఫిర్యాదు చేసిన మహిళా రైతు

**ములకలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముత్యాలంపాడులో తనకు ఉన్న 5.10 కుంటల భూమిలో తెలియకుండానే పంచాయతీ కార్యదర్శి జ్యోతి కొంతమేర భూమిలో క్రీడా మైదానం ఏర్పాటు చేసిందని ములకలపల్లి పోలీసుస్టేషన్‌లో మహిళా రైతు వూకే గంగమ్మ గురువారం ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదులో తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని, అందులో పెద్దకుమారుడు మృతిచెందాడని, చిన్నకొడుకు వూకే నర్సింహారావు ఉన్నాడని తెలిపింది. నా కుటుంబం మొత్తం ఇదే భూమిపై ఆధారపడి జీవిస్తున్నానని, తనకు తెలియకుండా తన భూమిలో నిర్మించిన క్రీడామైదానం తొలగించి నా పట్టా భూమిని నాకు అప్పగించాలని తన కొడుకుతో కలిసి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

### -ఎమ్మెల్యే మెచ్చాకు వినతి

**ములకలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని పంచాయతీల్లో పంచాయతీ జూనియర్ కార్యదర్శులుగా నియమించబడి నాలుగేళ్లు కావస్తున్నా ఇంతవరకు ఎలాంటి రెగ్యులర్ జరగలేదని, తమను రెగ్యులర్ చేసేలా ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కలిసి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జూనియర్ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రొబెషన్ పిరియడ్ పూర్తిచేసుకుని నాలుగుళ్లేగా పనిచేస్తూ ప్రభుత్వం ఆదేశించిన పనులన్నింటినీ విజయవంతంగా చేస్తున్నామని, మా రెగ్యులర్ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని ఆ వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో 20 పంచాయతీల జూనియర్ కార్యదర్శులు ఉన్నారు.

## పీహెచ్‌సీలో వైద్యాధికారులను సన్మానించిన సిబ్బంది

**సుజాతనగర్, జనవరి 5 - ప్రభాతవార్త:**



సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే నిర్వహించారు. ముఖ్యంగా క్షయవ్యాధి సంబంధించి ఎలా సంభవిస్తుంది, నివారణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న చికిత్స గురించి ఆశా కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. అదే విధంగా జనవరి 18 నుంచి జరగబోయే కంటివెలుగు కార్యక్రమం గురించి ప్రతీ గ్రామ పంచాయతీ స్థాయిలో ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అర్హుల జాబితా ప్రణాళిక తదితర విషయాల గురించి ఆశా కార్యకర్తలకు, పీహెచ్‌సీ సిబ్బందికి వివరించారు. పీహెచ్‌సీని సందర్శించిన వైద్యాధికారులు పర్సానాయక్, డాక్టర్ రమేష్‌లను శాలువ కప్పి సన్మానించారు. హెచ్ఈవో, పీహెచ్ఎన్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## గొంతమ్మ గుట్టను ఏకో టూరిజంగా మార్చాలని విజ్ఞప్తి

**కాటారం, జనవరి 5, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ప్రతాపగిరి గుట్ట, గొంతమ్మ గుట్టను ఎకో ట్యూరిజంగా మార్చాలని గురువారం డిఎఫ్ఓ బూక్య లావణ్యకు వినతిని అందజేశారు. ప్రతాపగిరి గుట్ట, గొంతమ్మగుట్టలు అత్యంత ప్రాచుర్యం కలిగి, చారిత్రాత్మక ఆనవాళ్లలో, ప్రాకారాలు, కాకతీయుల తోరణ శిల్పాలు, దైవ శివలింగాలు, లక్ష్మీదేవర, నందీ, విష్ణుచక్రం, పాండవుల భేరి, కొల్లుకుంట, కోనేరు, తదితర ప్రాశస్య అంశాలు అనేకం ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది జనవరి మాసం చివరిలో 4రాష్ట్రాల ఆదివాసీలు, గిరిజన భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి గుట్టపై బోనాలు పట్నాల జాతర మహోత్సావాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. భక్తులకు త్రాగునీరు, విద్యుత్ దీపాలకై నిధులు విడుదల చేసి భక్తులకు సౌకర్యం కల్పించాలని జిల్లా అటవీశాఖ అధికారిణీ బూక్య లావణ్యకు వినతిని అందించినట్లు తెలిపారు. వినతిని అందించిన వారిలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, చీమల రాజు, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, కుమ్మరి అశోక్, కొట్టె సతీష్, జనగామ కరుణాకర్ రావు తదితరులు ఉన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మంత్రిని కలసిన సేవలాల్ సేన నాయకుడు

*భూపాలపల్లి, జనవరి 05, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను గురువారం జయశంకర్ భూపాలపల్లి పర్యటనకు వచ్చిన సందర్భంగా సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుగులోత్ సంతోష్‌నాయక్ మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ శక్తికేంద్రాల ఇంచార్జిల సమావేశం

*జూలూరుపాడు, జనవరి 5 - ప్రభాతవార్త:*

జూలూరుపాడులో బీజేపీ శక్తి కేంద్రాల ఇంచార్జిల సమావేశాన్ని నిర్వహించారు. మాజీ పార్లమెంట్ మెంబర్, మాజీ మంత్రివర్యులు ధరావత్ రవీందర్ నాయక్ పాల్గొన్నారు. వారిని బీజేపీ నాయకులు శాలువతో సన్మానించారు. ఈ నెల 7వ తేదీన ప్రతీ అసెంబ్లీ కేంద్రంలో పోలింగ్ బూత్ సభ్యుల సమ్మేళ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమ్మేళనంలో ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రసంగిస్తారని, ప్రతీ పోలింగ్ కేంద్రం నుంచి బూత్ కమిటీ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, విద్యాసగర్, శ్యాం రాథోడ్, నున్నా రమేష్, నెల్లూరు కోటేశ్వరరావు, కొవ్వూరు నాగేశ్వరరావు, భూక్యా శ్రీను, సిరిపురపు ప్రసాద్, భూక్యా రాజేష్, రమేష్, కంచి సోమయ్య, భూక్యా రవి, వందనపు సుబ్బు, కిరణ్‌లు పాల్గొన్నారు.

## పాల్వంచలో నూతన సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

*పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:*

రానున్న రోజుల్లో ఆర్టీసీని మరింత బలోపేతం చేయడంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అధునాతన సౌకర్యాలతో రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. జిల్లాలో ఆయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకుశంకుస్థాపన చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో రూ.41 లక్షలతో ఆర్టీసీ బస్టాండ్ మరమ్మతులతో పాటు నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పాల్వంచలో నూతన సూపర్ లగ్జరీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ అనుదీప్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గద్దల రమేష్ జన్మదిన వేడుకలు

*పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ జన్మదిన వేడుకలను కేటీపీఎస్ సీ కాలనీ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. టౌన్ అధ్యక్షుడు కాపా శ్రీనివాసరావు, మధు, భూక్యా గిరిప్రసాద్, అభిమానుల సమక్షంలో ఆయనతో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మండల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి

*మహాదేవ్‌పూర్(కాటారం), జనవరి 05, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండల సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను కోరగా సానుకూలంగా స్పందించినట్లు ఎంపిపి రాణీబాయిరామారావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంకు హాజరైన మంత్రిని కలసి వినతి పత్రం అందజేయటం జరిగిందని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని రాపల్లికోట, బెగుళూరు, సూరారం, బ్రహ్మణపల్లి గ్రామ పంచాయతీల భవన నిర్మాణంకు నిధులు విడుదల చేయాలని, గ్రంధాలయ భవన నిర్మాణంకు రూ. 20 లక్షలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంకు రూ. 50 లక్షలు, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు రూ. 10 లక్షలు, ఏటిడబ్ల్యూఓ కార్యాలయంతో పాటు ఇతర రోడ్ల నిర్మాణంకు నిదులను కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించటం జరిగిందని తెలిపారు.

# లబ్దిదారులందరికీ క్రమబద్దీకరణ పట్టాలు ఇవ్వాలి

**- కారణం చూపకుండా తిస్కరించడం సరికాదు**

**- టీడీపీ జిల్లా నాయకుడు కనుకుంట్ల కుమార్**

*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో స్థలాల క్రమబద్దీకరణ కోసం జీవోనంబర్ 76 ప్రకారం ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల్లో కొద్దిమందికి మాత్రమే పట్టాలు క్రమబద్దీకరించారని, మిగిలిన వారికి ఇళ్లు ఉండి, ఇంటినంబర్లలో పన్ను చెల్లిస్తున్నారని, అందరికీ పట్టాలు ఇవ్వాలని టీడీపీ జిల్లా నాయకుడు కనుకుంట్ల కుమార్ అన్నారు. కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ధరఖాస్తు చేసుకున్న వారిలో కొంత మంది ధరఖాస్తులను అసలు కారణం ఏంటో కూడా తెలపకుండానే తిస్కరించడం సరికాదన్నారు. 2009 తర్వాత సుమారు 2 వేల మందికి పట్టాలిచ్చి మిగిలిన 8 వేల మందిని తిస్కరించడం ఏంటని ప్రశ్నించారు. మరలా ధరఖాస్తు చేరసుకోమని అధికారులు కోరినందున మరలా 5 వేల మంది ధరఖాస్తు చేసుకున్నారని, వీరిలో కొంత మందికి పట్టాలు ఇచ్చి 2500 ధరఖాస్తులను మరలా తిస్కరించారన్నారు. సొంత ఇళ్లు ఉండి, ఇంటి పన్నులు చెల్లిస్తున్న వేలాది మందికి క్రమబద్దీకరణ ఫీజు, రెండు, మూడు సార్లు సర్వే కోసం చెల్లించారని, కానీ అధికారులు మాత్రం కావాలనే ఇలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు పట్టాలు తిస్కరించిన వారికి మరలా ఒక అవకాశం కల్పించి వారికి పట్టాలు మంజూరు చేసి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చేంత వరకు టీడీపీ తరపున పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బీవీ రమణారావు, వేముల శ్రీనివాస్, కోటయ్యలు పాల్గొన్నారు.

# ప్రకృతి హరితదీక్షలో భాగంగా వంద మొక్కలను నాటిన ఎంవీఐ

*కొత్తగూడెం టౌన్, జనవరి 5 - ప్రభాతవార్త:*




పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకృతి హరితదీక్షను చేపట్టి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, తెలంగాణ సాంఘిక సంక్షేమశాఖ పాఠశాల, కళాశాలల్లో గురువారం టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య ఆధ్వర్యంలో వంద మొక్కలను నాటారు. పంచాయతీరాజ్ ఈఈ సుధాకర్ కూడా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్‌వో శ్రీనివాసరావు, మొక్కల రాజశేఖర్, సీడీపీవో కనకదుర్గ, ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య, సుగుణారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాగర్ సీడ్స్‌వారి సరికొత్త మిరప వంగడం షైన్ 119

*చంద్రుగొండ, జనవరి 5 - ప్రభాతవార్త:*




వివిధ వైరస్‌లు అధిగమించి రైతులను ఆత్మహత్యల నుంచి బయట పడేసేందుకు శ్రీసాగర్ సీడ్స్ షైన్ 119 అనే రకం వంగడాన్ని రైతులకు అందించడంతో ఈ ఏడాది ఆ రకం వాడి అధిక దిగుబడి రాబోతున్న చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామానికి చెందిన భూక్యా లాలు అనే రైతు ఈ సంవత్సరం మూడెకరాలు మిర్చిని షైన్ 119 అనే రకాన్ని సాగు చేయడంతో విపరీతమైన పూత వచ్చి కాయలు కాయడంతో గురువారం జూలూరుపాడు మండలానికి చెందిన సీతారామ ట్రేడర్స్ వారి ఆధ్వర్యంలో శ్రీ సాగర్ సీడ్స్ కంపెనీ వారు ఐదు మండలాల రైతులతో మంగయ్యబంజర గ్రామంలో రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ క్షేత్రానికి ఐదు మండలాల నుంచి ఆ మిరప చేను చూసి అందుకు 1500 నుంచి 2000 మంది రైతు సోదరులు రైతు ప్రదర్శన క్షేత్రంలో పాల్గొన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు కంపెనీ ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, మురళీజ రైతులకు ఆ కంపెనీ షైన్ 119 వంగడంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతు దంపతులను నూతన వస్త్రాలను బహుకరించి శాలువాలతో ఘనంగా పలువురు సన్మానించారు.

# క్యాన్సర్ నివారించే వ్యాధి: కలెక్టర్ కె. శశాంక

*కురవి, జనవరి 05, ప్రభాతవార్త:*

క్యాన్సర్ ప్రాణాంతకమే అయిన నివారించే వ్యాధి అని ప్రతి ఒక్కరు గుర్తించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బలపాల గ్రామంలో బంజారా హిల్స్ కు చెందిన రోటరీ క్లబ్ ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్, హైద్రాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో నలుగురు డాక్టర్లతో కలిసి 10 మంది టెక్నీషియన్లు మొత్తంగా 14 మంది మొబైల్ వాహనంతో క్యాన్సర్ స్కానింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. శశాంక ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్ అనగానే ప్రాణాంతకమైన వ్యాధిగా విస్తృత



ప్రచారంలో ఉందని, ఎంతోమంది నిర్లక్ష్యంతోనే ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆరోగ్యం మీద అత్యంత శ్రద్ధ అవసరమని తొలిదశలోనే దానిని గుర్తించి వైద్యం పొంది రక్షింపబడిన వారు ఎంతోమంది ఉన్నారన్నారు. అదేవిధంగా క్యాన్సర్ ప్రధానంగా గర్భసంచి, రొమ్ము, నోటి వంటి మూడు విభాగాలకు సోకుతుందని, తొలిదశలోనే దానిని గుర్తించి మంచి వైద్యం తీసుకుంటే తప్పనిసరిగా తగ్గిపోతుందన్నారు. బలపాల గ్రామంలో 75 మంది క్యాన్సర్ బాధితులను గుర్తించారని వారిని స్కానింగ్ చేసి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ వ్యాధిపై అపోహలు పెట్టుకోరాదని మొహమాట పడకుండా ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించాలని తద్వారా కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, ఉపవైద్యాధికారి ఉమా గౌరీ, ప్రభాకర్ రావు, ఎంపీవో రవీందర్, డిపివో సాయిబాబా, డిటి రఫీక్, సర్పంచ్ ముండ్ల ప్రమీల రమేష్, ఎంపీటీసి పిట్టల రమణ, వైద్యులు దేవరపల్లి కేశవరావు, శ్వేత, ప్రభాకర్ రెడ్డి, సౌజన్య, స్రవంతి,సుధీర్ నాయక్, ఆశాలు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు షీ టీం ద్వారా నిఘా



*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:*

సమాజంలో మహిళలతో పాటు విద్యార్థినులకు షీటీం, భరోసా సెంటర్ ద్వారా నిఘా ఉంటుందని సిసిఎస్ సిఐ మోహన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో భరోసా సెంటర్, సైబర్ క్రైమ్, షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మోహన్ మాట్లాడుతూ పిల్లలు ఇతర వ్యక్తుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ చదువు పట్ల నిర్లక్ష్యం చూపకుండా పట్టుదలతో చదివినట్లయితే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ మధ్య కాలంలో మహిళలతో పాటు బాలికల పట్ల అనేక సంఘటనలు జరిగాయని వీటన్నింటిని నెమరు వేసుకుంటూ చదువుకోవాలని ప్రతి విద్యార్థిని తల్లిదండ్రుల కష్టనష్టాలను గుర్తించుకొని చదివినట్లయితే భవిష్యత్తులో మీకు కూడా అలాంటి ఇబ్బందులు కలగవన్నారు. ప్రేమ పేరుతో మోసపోకుండా ధైర్యంతో ముందుకు సాగుతూ పోకిరీల పట్ల ఏదైనా సమస్య వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు కుటుంబ సభ్యులకు తెలియచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు గత కొన్ని సంవత్సరాల క్రితం మన కుటుంబీకులు అవలంభించిన సంప్రదాయాలను తెలుసుకోవాలని అప్పుడే మనకు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడుగు నర్సయ్య, ఏఎస్సై ఆనంద్, సైబర్ టీం సభ్యులు శ్రీకాంత్, పార్వతి, ఊర్మిళ, సుప్రజ, జయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల పాత్ర చాలా గొప్పది

*మహబూబాబాద్ రూరల్, జనవరి 05, ప్రభాతవార్త:*

సమాజంలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర చాలా గొప్పదని రాష్ట్ర గిరిజన మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో పిఆర్టీయు ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం, పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు పడుతున్న తపన మరువలేనిదని ఈ విద్యా సంవత్సరం కూడా మరింత సమర్ధవంతంగా పనిచేస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని విద్యలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేవిధంగా విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను



అందించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు సంక బద్రీనారాయణ, ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, మండలాధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ నాయక్, మురళీధర స్వామి, గుగులోతు హాల్యా నాయక్, మహ్మాద్ అలీ, కనకయ్య, ఉమాదేవి, శ్యామలాదేవి, గాయత్రి, గీత, సుజాత, సునీత, శంకర్ నాయక్, వెంకట రమణ, వెంకన్న, నర్సింహారావు, పాల్గొన్నారు.

## రెడ్యానాయక్‌ను పరామర్శించిన జెడ్పీటీసి శారద



*మరిపెడ, జనవరి 05, ప్రభాతవార్త:*

మోకాలికి శస్త్రచికిత్స హైద్రాబాద్‌లో చేయించుకొని తన స్వగృహమైన చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చేరుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గురువారం బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రామసహాయం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తానంచెర్ల పరిధిలోని ప్రజాప్రతినిధులతో పాటు జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్ పరామర్శించారు. వారి యోగక్షేమాలను తెలుసుకొని త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సత్కారంలో నాయకులు ముఖేష్, వీరభద్రం, లింగు స్వామి, శ్రీను, అంజి, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారి సేవలు అభినందనీయం



*మరిపెడ, జనవరి 05, ప్రభాతవార్త:*

వైద్యాధికారి సేవలు అభినందనీయమని వైస్ ఎంపిపి గాదె అశోక్ రెడ్డి అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి రవిని శాలువాతో కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ దావఖానాలపై రోగులకు నమ్మకం కల్పించే విధంగా గర్భిణీలకు ఉచితంగా నార్మల్ డెలివరీలు చేయడం హర్శనీయమన్నారు. వారు స్థానికంగా ఉండి రాత్రి, పగలు అనే తేడా లేకుండా రోగులకు అందుబాటులో ఉండి సేవ చేయడం ఆయనకు వృత్తిపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ సన్మానంలో జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, సత్యనారాయణ రెడ్డి, బాలాజి, శంకర్, ముఖేష్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

## మిర్చి పంటపై శాస్త్రవేత్తల క్షేత్ర పరిశీలన

*కురవి, జనవరి 05, ప్రభాతవార్త:*

మండలంలోని నేరడ శివారు బాల్య తండాలో బెంగుళూరు, హైద్రాబాద్ నుండి వచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్తలు గురువారం మిర్చి పంటను క్షేత్ర పరిశీలన చేసి అనంతరం రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మిర్చి పంటను నాశనం నల్లి నివారణ కోసం రైతులు బేవేరియా, లేకానీసిలియన్, బ్యాసిల్లుస్, సూడోఎ ౼నాస్ లాంటి జీవ శిలింధ్రాలను వాడటం వల్ల చాలా వరకు ఉధృతి తగ్గుతుందని తెలిపారు. రైతులతో వీటిని పిచికారి చేయించి రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రవణప్ప, రచన, మిథున్, వేణుగో పాల్ రెడ్డి, శ్రీదేవి, జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్ర మ శాఖాధికారి కె.సూర్యనారాయణ, ఉద్యానవన



అధికారి మహేష్,మాలతి,భాస్కర్, జిల్లా వ్యవసా య అధికారి ఛత్రు నాయక్, ఏవో వీరాసింగ్, శోభన్ బాబు, అనిత శ్రీ, పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## జామండ్లపల్లిలో రోడ్డు సౌకర్యం కల్పించాలి



*మహబూబాబాద్ రూరల్, జనవరి 05, ప్రభాతవార్త:*

గత కొన్ని సంవత్సరాల క్రితం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జామండ్లపల్లి ప్రాంతంలో ఉన్న కాలనీలకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలోని తహశీల్ధారు కార్యాలయంలో అధికారికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ మాట్లాడుతూ గత 21 సం॥ల క్రితం ప్రభుత్వం 42 ఇళ్లు ఇవ్వడం జరిగిందని, ఇప్పటికి ఆ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, ఉమ, లక్ష్మి, సంతోష్, వెంకట నర్సయ్య, వెంకన్న, భద్రమనంమ, అరుణమ్మ, వెంకటమ్మ, కళమ్మ, మదార్, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, పాల్గొన్నారు.

## టెన్త్ ప్రత్యేక తరగతులు



## సమర్ధవంతంగా నిర్వహించాలి

*మహబూబాబాద్, జనవరి 05, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను సమర్ధవంతంగా నిర్వహించాలని విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ నూనత సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సంఘ జిల్లా అధ్యక్షులు భిక్షం గౌడ్ మాట్లాడుతూ పాఠశాలల విద్యాశాఖ అనేక సమస్యలు ఎదుర్కొంటుందని వెంటనే ప్రభుత్వం స్పందించి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, వీరభద్రం, ప్రసాద్, ప్రమోద్ కుమార్, శ్రీనాథ్, డేవిడ్ రాజ్, రాజేష్, ఏసిజి మందుల శ్రీరాములు, బుచ్చయ్య, పాల్గొన్నారు.



## జైలు సూపరింటెండెంట్‌కు ఆత్మీయ వీడ్కోలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 05, ప్రభాతవార్త:*

బదిలీపై వెళ్తున్న మహబూబాబాద్ సబ్‌జైల్ సూపరింటెండెంట్ నర్మెట చంద్రశేఖర్‌కు జైలు అధికారులు గురువారం జిల్లా కేంద్రంలో జైలు అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. గత నాలుగేళ్లుగా వృత్తి పట్ల సేవానిరతి, అంకిత భావంతో జైలుకు సేవలందించిన నర్మెట చంద్రశేఖర్ బదిలీపై ఇల్లందు సబ్‌జైలుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో జైలు సూపరింటెండెంట్ మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులు, జవాన్లు, ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రతి ఉద్యోగికి స్థాన చలనం తప్పదన్నారు. పనిచేసినన్ని రోజులు మనం నిర్వర్తించిన బాధ్యతలు, మన నీతి నిజాయితీలే మన విలువలను తెలియచేస్తాయన్నారు. మనం ఎక్కడ విధులు నిర్వర్తించినా అందరికీ స్ఫూర్తిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు భిక్షపతి, రవీందర్, సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, నారాయణ, అహ్మద్, నిరంజన్, శిరిప్రసాద్, రవి,

# శనివారం ప్రారంభం కానున్న సంతను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జనవరి5 (ప్రభాతవార్త): మండల పరిధి మద్రిగూడెం గ్రామ సమీపంలో కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వెలసిన శ్రీభూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం ప్రారంభం కానున్న సంతను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని వేటవెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్ పేర్కొన్నారు. గురువారం ఆలయ ఆవరణలో కమిటీ సభ్యులు, అర్చకులు, పెద్దలతో కలిసి గోడపత్రిక లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సంబందించిన రుసుము ఆలయ



కమిటీ చెల్లించి రసీదుపొంది సంతలో వ్యాపారం నిర్వహించుకోవచ్చుని, సంతేర్పాటుతో ఆలయఅభివృద్ధికి కొంత ఆదాయం సమకూర నుందని పేర్కొన్నారు. ప్రతి శనివారం ఆలయ ప్రాంగణంలో వారం సంత ఏర్పాటు చేయబడు నని తెలిపారు. ఇంటిలోకి సరిపడ నెలసరి సరుకులు, కూరగాయలు, కొద్దిపాటి తక్కువ ధరలకు దొరికే వెసలుబాటు ఉంటుందని, దూరప్రాంతాల సంతలకు వెళ్ళి వ్యయప్ర యాసాల పడకుండా కావల్సిన పశువులు, మేకలు, గొర్రెలు, తదితర అవస రాలను తీర్చే సరుకులు సంతలో అభించునని ప్రతిఒక్కరు సంతను సద్వినియోగం చేసుకొని విజయవం తానికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమ ంలో అర్చకులు రామాయణం మధుస్వామి, సంత యజమాని తునిగర్ విజయ్, కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, తదితరులున్నారు.

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

గార్ల, జనవరి5 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువార ం ఏర్పాటు చేసిన టిఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులు, సంఘం నాయకులతో కలిసి



ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనూతన సంవత్సరంలో చేపట్టే కార్యక్రమాలలో అన్ని విజయాలు సాధించాలని, ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా సంబందిత ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రాము, ఎంపిడిఓ రవీందర్, సంఘం జిల్లా కార్యదర్శి జి.భద్రునాయక్, మండల అధ్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్, ప్రధానకార్యదర్శి వి.భాస్కర్‌రావు, ఉపాధ్యక్షులు ఏ.శివరాం ప్రసాద్, డి.స్వర్ణలత, తులసిదాసు, జిల్లా కమిటీ సభ్యులు జె.సుశీల, బి.రాజేశ్వరీ, మండల కమిటి సభ్యులు షరీఫ్, సుజాత, వెంకట్రావు, తదితరులున్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

టేకులపల్లి, (ప్రభాతవార్త): చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్‌లు అన్నారు. గురువారం టేకులపల్లి మండల కేంద్రంలోని ఐపిఎల్ హరిప్రియ కప్పు క్రికెట్ పోటీలను ఆర్గనైజర్ జాటోత్ నరేష్‌నాయక్ క్రీడా నిర్వహణలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని ఇస్తాయని అంతేకాకుండా క్రీడలు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ కూడా అనుకూలిస్తాయని ప్రతి ఒక్కరికీ క్రీడలపై ఆసక్తి ఉండాలని,ఇల్లందు నియోజకవర్గంలో అణిముత్యాలు లాంటి క్రీడాకారులు ఉన్నారని, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు బానోత్



రామనాయక్, బానోత్ కిషన్ నాయక్, సర్కిల ఇన్స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ భూక్య శ్రీనివాస్, ఆంతోటి రాకేష్, కాలే అభినయ, ఆర్గనైజర్స్ జాటోత్ నరేష్, టి.ప్రవీణ్, బి. సందీప్, వినోద్, బి.హేమంత్, పోలీస్‌సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 10న హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

ఇల్లెందు, (ప్రభాతవార్త): ఇల్లెందు నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సూచనతో టీఎస్‌కె (టాస్క్), కలర్ స్కై టెక్నాలజీస్ సహకారంతో ఇల్లెందులోని ప్రజాభవన్‌లో హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు హరిప్రియా ఫౌండేషన్ చైర్మన్ హరిసింగ్ నాయక్ తెలిపారు. జాబ్‌మేళాలో పదో తరగతి చదివిన వారి నుంచి పై చదువులు, చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగు అవకాశం లక్ష్యంగా జాబ్‌మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలో గల నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో హరిప్రియ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిలివేరి సత్యనారాయణ, చపురుపల్లి



శ్రీనివాస్, సయ్యద్ జానీపాషా, మనోహర్ తివారి, తాతా గణేష్, గంగావత్ లక్ష్మణ్, బొమ్మెర్ల వరప్రసాద్, గిన్నారపు రాజేష్, సీతారాంలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఇల్లెందు, (ప్రభాతవార్త): పాల్వంచలోని నవభారత్ కంపెనీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన టేకులపల్లి మండలం సులానగర్‌కు చెందిన దామల్ల బాబురావు కుటుంబ సభ్యుల్ని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బుధవారం పరామర్శించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా, ఇద్దరు ఎమ్మెల్యేలు పాల్వంచలో బాధిత కుటుంబాన్ని, నవభారత్ కంపెనీ యజమాన్యాన్ని పిలిచి మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం చేశారు. మృతి చెందిన కుటుంబానికి నష్టపరిహారం కింద రూ.17 లక్షలు (ఇన్సూరెన్స్‌తో కలిపి), మృతుని భార్యకు నెలకు పింఛన్ రూ.9 వేలు, మృతుని పాపకు నవభారత్ పాఠశాలలో ఉచిత విద్య అందించడం, నవభారత్ యాజమాన్యం ఒప్పుకుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్



టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, ఉండేటి బసవయ్య, బర్మావత్ శివకృష్ణ, బోడ రమేష్, కుమ్మరి గురువయ్య, గ్యార వృద్ధి, కుమ్మరి చౌదరి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు శిక్షణ

టేకులపల్లి, (ప్రభాతవార్త): మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులాన గర్‌లో వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ఒక రోజు శిక్షణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మంతెన విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ నెల 18వ తారీఖు నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమం, విధి విదానాలపై, ఊపిరితిత్తులకు సోకే వ్యాధులైన క్షయ,న్యూమోనియా, బ్రోంకేటీస్, స్వైన్ ఫ్లూ, కరోనా తదితర వ్యాధులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి సనవత్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ అధికారి సీతమ్మ, పబ్లిక్ నర్స్ సత్యవతి, సూపర్‌వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఆరోగ్యకరమైన నేలను అందించాలి



నెల్లికుదురు, జనవరి 5, (ప్రభాతవార్త): రాబోవు తరాలకు ఆరోగ్యకరమైన నేలను అందించాలని బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలతోపాటు జడ్‌పిఎచ్ఎస్ పాఠశాలల్లో మైరుడా స్వచ్ఛంధసంస్థ ఆధ్వర్యంలో కాటన్ కనెక్టు వారి సహకారంతో ప్రైమరీ సస్టైనబుల్ కాటన్ ప్రోగ్రామ్‌లో బాగంగా పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, బాల కార్మికుల నిర్మూలన అనే అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే భారతదేశపు చిత్రపటం ఆకారం విద్యార్థులచే ప్రదర్శన చేసి, బాలకార్మిక నిర్మూలపై అవగాహన కల్పించారు. అనంతరం జడ్‌పిఎచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిపితోపాటు హజరైన ప్రముఖులు మాట్లా డుతూ...ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో సుస్థిరమైన మార్పులు తీసుకరావాలన్నారు. సుస్థిరమైన వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలను పండించడంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని భావితరాలకు అందించేలా ప్రయత్నాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణి శ్రీనివాస్,ఎచ్ఎంలు వెంకట రాజయ్య, ఖలీద్ అహ్మద్, సంస్థ మండల కోఆర్డీనేటర్ రవీందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## 7న విజార్డు ఆంగ్ల పోటీలు

నర్సింహులపేట, జనవరి 5, (ప్రభాతవార్త): ఈ నెల 7న ఇంగ్లీష్ భాష ఉపాధ్యాయుల అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ రిసెర్చు అండ్ ట్రెనింగ్, భారతి పౌండేషన్ సహకారంతో మండల స్థాయిలో స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని మండల కన్వీనర్ భూక్య లచ్చు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



మాట్లాడుతూ...విద్యార్థుల్లో భయాన్ని తొలగించి, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కేజీబివి పాఠశాలలో 8వ, 9వ తరగతి చదివే విద్యార్థులకు మెడల్‌స్కూల్‌లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రజల నుండి వచ్చిన దరఖాస్తును స్వీకరించాలి



నర్సింహులపేట, జనవరి 5,(ప్రభాతవార్త): ప్రజలనుండి వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షుణంగా పరిశీలించి స్వీకరించాలని తొర్రూరు డిఎస్పీ రఘు పోలీసులకు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, స్టేషన్‌లోని కేసుల వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పెండింగ్‌లో కేసులన్నింటిని పరిష్కరించాలని, ప్రజల నుండి వచ్చిన ప్రతి ధరఖాస్తు ముఖ్యమే అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలల్లో మొక్కలను నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సిఐ సత్యనారాయణ, ఎస్సై మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# వెయింగ్ మిషన్లు అందజేసిన సర్పంచ్

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు సర్పంచ్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో డిజిటల్ వేయింగ్ మిషన్లను అందజేసారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి నిలోఫర్‌అజీ ్మ విజ్ఞప్తి మేరకు సర్పంచ్ తన స్వంత ఖర్చుతో డిజిటల్ వెయింగ్ మిషన్లను సమకూర్చారు. కాగా గ్రామపంచాయతి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెయింగ్ మిషన్లను సంబంధిత అంగన్‌వాడీ టీచర్లకు పంపిణి చేసారు. అంగన్‌వాడీ కే ంద్రాల పరిధిలోని నవజాత శిశువులతో పాటు పూర్వ ప్రాథమిక చిన్నారులకు వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వారి శారీరక పెరుగుదలను ఎప్పటికప్పుడు గుర్తిం చేందుకు ఉపయోగించే వేయింగ్ మిషన్లను కేంద్రాలలో సది ్వని యోగం చేసుకోవాలని కోరారు. వెయింగ్ మిషన్లను అందజేసిన సర్పంచ్‌కు సిడిపిఓ కృతజ్ఞతలు తెలిపారు. గూడూరు పంచాయతి పరిధిలో మొత్తం 8 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా మిగిలిన మూడు కేంద్రాలకు కూడా వెయింగ్ మిషన్లు అందజేసేందుకు ముందుకు రావా లని సిడిపిఓ కోరారు. ఈ కార్య క్రమంలో పెసా కార్యదర్శి, మాజి ఎంపిటిసి సభ్యురాలు ఐలబోయిన సమ్మక్క, పంచాయతి కార్యదర్శి భీమానాయక్, సూపర్‌వైజర్ రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు అనిత, రామక్క, ప్రకృత, ఉమ, ఈశ్వరి, సువర్ణ పాల్గొన్నారు.



## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## పాఠశాలకు స్పీకర్‌బాక్స్ బహుకరించిన టీచర్



గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం ప్రవృత్తిగా కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్ మరో ప్రక్రియతో ముందుకొచ్చాడు. గోపినాథ్ తాను పని చేస్తున్న మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు రూ.18వేలు వెచ్చించి ఖరీదు చేసిన స్పీకర్‌బాక్స్‌ను బహూకరించాడు. ఈ మేరకు గురువారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, హెచ్‌ఎం సుమలత సమక్షంలో స్పీకర్‌బాక్స్‌ను పాఠశాలకు అందజేసాడు. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ మైక్ ఉపయోగించడం ద్వారా పిల్లల్లో స్టేజిఫియర్‌ను పోగొట్టే ప్రయత్నంలో భాగంగా దైనందిన పాఠశాల ప్రతిజ్ఞ, ప్రార్థనలు చేయడానికి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి వినియోగించనున్నట్లు తెలిపారు. కాగా పాఠశాల గదుల్లో తమ వంతుగా ఫ్లోరింగ్ చేయిస్తామని వెంకటకృష్ణారెడ్డి, వీరన్నలు హామీ ఇచ్చారు.

## నేడు మర్రిమిట్టలో హోమియో శిబిరం

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో ఈనెల 6న ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గూడూరు ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీ వైదా ్యధికారిణి ఆర్.రజిత తెలిపారు. వైద్యశిబిరం ఏర్పాటును పురస్కరించుకొని గురువారం ఆ గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి ఆరోగ్య వివరాలు సేకరించినట్లు తెలిపారు. గ్రామస్తులు హోమియో వైద్య శిబిరాన్ని సది ్వనియోగం చేసుకోవాలని రజిత కోరారు.

## నేడు సంక్రాంతి పోటీలు

కేసముద్రం, జనవరి 5, ప్రభాతవార్త

ఈ సంవత్సర సంక్రాంతి సంబురాల్లో భాగంగా స్థానిక నటరాజ కళానికేతన్ ఆధ్వర్యంలో ఈనెల 6న కేసముద్రం విలేజి ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు సిహెచ్ వెంక ట్రాంనర్సయ్య తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే లక్ష్యంతో మండల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ, పాటల పోటీలు ఆరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలైన వారికి సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈనెల 15న సినీ, టివి నటుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు. మండలంలోని అన్ని మేనేజ్‌మెంట్ల కింద పని చేస్తున్న విద్యాసంస్థల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేసిన దుబ్బాక రమేశ్

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలం జిల్లెళ్ల గ్రామంలో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సామాజిక సేవా కార్యకర్త దుబ్బాక రమేశ్ గురువారం విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దుబ్బాక రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, దుబ్బాక శ్రీనివాస్, గొట్టం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జీవన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటిసి

చందుర్తి, ప్రభాతవార్త :



మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి చందుర్తి జడ్పీటిసి సభ్యులు నాగం కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జీవన్‌రెడ్డి నివాసంలో జడ్పీటిసి కుమార్ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జీవన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని వేడుకున్నట్లు జడ్పీటిసి తెలిపారు.

## అగ్నిబాధిత కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం

అశ్వాపురం,జనవరి 05,ప్రభాతవార్త.





మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన గుంజాల కృష్ణ కుటుంబ సభ్యులను గురువారం ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు ధనసరి సూర్య పరామర్శించి, తనవంతు సాయంగా బియ ్యం,నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి,కొండాబత్తుల ఉపేందర్,గుత్తికొండ పాములు, బచ్చు వెంకటరమణ,రహీంఖాన్,చెంచల రాము, సందీప్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, నర్సి ంహారావు, మానాది సైదులు,గుర్రం చెన్నయ్య,ముప్పు మహేష్, ఓరుగట్ల వెంకటేశ్వర్లు,దానూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్‌క్లబ్ ఆఫ్ అశ్వాపురం ఆధ్వర్యంలో**

**బాధిత కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్:** అశ్వాపురం ఆధ్వర్యంలో 5వేల రూపాయల నగదు,25కిలోల బియ్యం,దుస్తులు,వ ంటసామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మంతెన రత్నాకర్,కమటం నరేష్,క్లబ్ సభ్యులు ఛార్టర్డ్ ప్రెసిడెంట్ గాదె కేశవరెడ్డి,సజ్జ శ్రీను,సింగం శ్రీధర్,వర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

**జనంకోసం మనం ఆధ్వర్యంలో**

బాధిత కుటుంబానికి జనంకోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 10వేల రూపాయల నగదు,వంటపాత్రలు,దుస్తులు అందజేశారు.భద్రాచలం పట్టణానికి చెందిన దుర్గా స్వీట్స్ అధినేత బిర్రు సుధాకర్ దంపతులు 50కిలోల బియ ్యం,మొండికుంట గ్రామీణ వైద్యులు సుభాని 1000రూపాయలు అందజేశారు. మల్లెల మడుగు సర్పంచ్ కోడి క్రిష్టవేణి,సంస్థ ఫౌండర్ గూడూరు కృష్ణారెడ్డి, సభ్యులు పూనాటి పాపయ్య,గ్రామస్తులు ఐలయ్య,పాపయ్య పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 5ః సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 పంప్‌సెక్షన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో గ ు ర ు వా ర ం కొత్తకొండాపురం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పీకేఓసీ ప్రాజెక్టు మేనేజర్ మాలోత్ రాముడు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవాసమితి సభ్యులు ఎస్డీ.నాసర్‌పాషా, మల్లయ్య, రామం, పుల్లయ్య, సైదులు, లక్ష్మీనారాయణ, నరేష్, వినోద్, నరేందర్, శ్రీనివాస్, అభిలాష్, మోసిన్, సందీప్, రాము, చేతన్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గుండెంగ ఉపసర్పంచ్‌గా పద్మ

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త



మండలంలోని గుండెంగ గ్రామపంచాయతి ఉపసర్పంచ్‌గా చీకటి పద్మను ఎన్నుకున్నారు. గతంలో ఈ గ్రామపంచాయితి ఉపసర్పంచ్‌గా భాధ్యతలు నిర్వహించిన కందిక స్వామి గత నెలలో అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఆయన స్థానంలో మరొకరిని ఉపసర్పంచ్‌గా ఎన్నుకునేందుకు గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించిన క్రమంలో ఒకటవ వార్డు సభ్యురాలు చీకటి పద్మను ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్ ఎన్నిక సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి సర్పంచ్ హాజరు కాకపోవడంతో సీనియర్ వార్డు సభ్యుడు భద్రు అధ్యక్షతన సమావేశం నిర్వహించి ఎన్నిక ప్ర క్రియ చేపట్టినట్లు పంచాయతి కార్యదర్శి కోటేశ్వర్ తెలిపారు. కాగా సమావేశంలో పాల్గొన్న 8 మంది వార్డు సభ్యులు ఉపసర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ గ్రామ ఎంపిటిసి సభ్యుడు బోడ కిషన్ తెలిపారు. ఇదిలా ఉండగా గురువారం ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించినప్పటికీ తమకు ఇంకా సంబంధింత నివేదికలు అందలేదని ఎంపిఓ చంద్రమోహన్ తెలిపారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త



సావిత్రిబాయిపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతి బాపూలే బిసి బాలికల గురుకులంలో గురువారం ప్రత్యేక కార్య క్రమం నిర్వహించారు. ఈ మేరకు బామ్‌సెఫ్ ఆధ్వర్యంలో వివిధ ప్రభు త్వ పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మా నించారు. శాలువాలతో సత్కరించి సావిత్రిబాయిపూలే చిత్ర పటాలను బహుకరించారు. విద్యాభివృద్ధికి వారు అందిస్తున్న సేవలను అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఓ రాంరెడ్డి, బామ్‌సెఫ్ ప్రతినిధులు భీమ్లానాయక్, సురేష్‌నాయక్, ప్రిన్సిపాల్ స్వేత పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని కలిసికట్టుగా విజయవంతం చేద్దాం

### రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కలిసికట్టుగా పనిచేసి కంటివెలుగు రెండోదశ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. అలాగే ఇంటింటికి సర్పంచ్, వార్డుసభ్యుడు వెళ్లి గ్రామస్తులను కంటిపరీక్షలు చేసుకునేందుకు ఆహ్వానించాలని, ప్రజాప్రతినిధులు ఇది తమ కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని కోరారు. అంధత్వ నివారణ లక్ష్యంగా చేపట్టిన కంటివెలుగు-2 కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా సన్నద్ధత సమావేశం మంత్రి దయాకర్‌రావు అధ్యక్షతన గురువారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభమైంది. సమావేశంలో మంత్రి దయాకర్‌రావు ముందుగా అందరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని మొదటి విడతలో నాలుగు లక్షల మందికి పరీక్షలు నిర్వహించి విజయవంతం చేశామని, ఈసారి ఆరులక్షల మందిని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. జిల్లాలో 221గ్రామాలు, 30మున్సిపాలిటీలలో 26టీమ్స్, 30వైద్యాధికారులు పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఎంతడబ్బు అయినా సీఎం కేసీఆర్ ఖర్చు చేస్తారన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి దీనిని విజయవంతం చేయాలన్నారు. శుక్రవారం నుంచి మండల సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇందులో ఏ రోజుల్లో ఎక్కడ క్యాంపు అనేది నిర్ణయించాలన్నారు. సమావేశాలకు ఎమ్మెల్యే, జడ్పీ, మండలస్థానిక సంస్థల ప్రతినిధులను పిలువాలన్నారు. సమావేశాన్ని ఎంపీపీలు సమన్వయం చేయాలని, ప్రతీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. వీరంతా ఉదయం 9గంటలకే రావాలని, ఆలస్యం అయితే ఎవరికోసం వేచి చూడొద్దని, ప్రజలకు ఇబ్బంది రానివ్వకూడదన్నారు. అలాగే కంటివెలుగుపై గ్రామసభలు పెట్టి అవగాహన కల్పించాలన్నారు. గ్రామపంచాయతీకి ఖర్చుకోసం వెయ్యిరూపాయలు ఇస్తున్నట్లు, ఎన్నిరోజులు ఉంటే అన్నిరోజులు ఇస్తారని, ఆఫీసర్ టీమ్స్‌కు రూ.1500 ఇస్తున్నారన్నారు. గ్రామంలో అన్నివసతులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు దగ్గరుండి కల్పించాలని, అవసరం ఐతే సర్పంచ్‌లు, భోజనాలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. చాలామంది కంటి సమస్యలు ఉన్నా వెళ్లలేక తీసుకెళ్లేవారు లేక ఇబ్బందులు పడుతున్నారని, సీఎం కేసీఆర్ ఇది గుర్తించి ఇంటివద్దే పరీక్షలు చేసి అద్దాలు ఇస్తున్నారన్నారు. ప్రారంభం నుంచి క్యాంప్ అయ్యేవరకు సర్పంచ్ అక్కడే ఉండి పర్యవేక్షించాలని, దీనిని తమ కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలన్నారు. జిల్లాకు ఏడువేల రీడింగ్ గ్లాసెస్ వచ్చాయని, మిగిలిన వారికి పరీక్షలు చేసి 15రోజుల్లో అద్దాలు ఇస్తారన్నారు. వీటిని సర్పంచ్‌లు ఇంటింటికి వెళ్లి ఇచ్చిరావాలన్నారు. ఏ ఊరి ప్రజలు ఆ ఊరిలోనే చేసుకుంటారని, ప్రతీ గ్రామపంచాయతీల్లో, వార్డుల్లోకంటివెలుగు ఫ్లెక్సీలు పెట్టాలని, ప్రతీ రేషన్‌డీలర్ దుకాణం వద్దఫ్లెక్సీ పెట్టాలని దప్పుచాటింపు చేయించాలన్నారు. ప్రతీ మండలానికి స్పెషల్ ఆఫీసర్స్ మీటింగ్‌పెట్టాలని, చిన్న రిమార్క్ కూడా రావద్దన్నారు. ఇది గిన్నిస్‌బుక్‌లో ఎక్కబోతుందని, జనగామ జిల్లా నంబర్‌వన్‌గా నిలువాలన్నారు. కంటి వెలుగు క్యాంపు ఉన్న రోజున ఉపాధిహామీ పథకం బంద్ చేయాలని, సమిష్టిగా దీనిని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డివేషన్స్ లేకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీడీవోలు, ఎంపీపీలు, ఎంపీవోలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్థాయిలో అందరి భాగస్వామ్యం చేసుకుని క్షేత్రస్థాయిలో ఫ్లెక్సీలు, బ్యానర్లతో ప్రచారం కల్పించి అధికస్థాయిలో వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మోడల్ కంటి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకలజమున లింగయ్య, డీసీపీ సీతారాం, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిచిన జనగామ మున్సిపాలిటీ



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్వచ్ఛ సర్వేక్షన్, ఓడీఎఫ్ కేటగిరిలలో రాష్ట్రస్థాయిలో జనగామ మున్సిపాలిటీ మూడవ స్థానంలో నిలిచినట్లు జనగామ మున్సిపల్ కమిషనర్ జె.రజిత తెలిపారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ఫాస్ట్ మూవింగ్ కేటగిరిలో రాష్ట్రస్థాయిలో జనగామ మున్సిపాలిటీ మూడవస్థానంలో నిలిచినందుకు, ఓడీఎఫ్++ కేటగిరిలలో మన జనగామ మున్సిపాలిటీ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను రాష్ట్ర పురపాలక శాఖమంత్రి కేటీఆర్, కమిషనర్, సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ హైదరాబాద్ చేతుల మీదుగా సర్టిఫికెట్, అవార్డును అదనపు కలెక్టర్(స్థానికసంస్థలు) ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్‌తో కలిసి అందుకోవడం జరిగిందని తెలిపారు.

## ఎమ్మెల్యే నరేందర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలంగాణ ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్షుడు జరుపుల వీరాస్వామి

**వరంగల్, ప్రభాతవార్త:**

తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ వరంగల్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు జరుపుల వీరాస్వామి అధ్వర్యంలో గురువారం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరుపుల వీరాస్వామి మాట్లాడుతూ కార్మిక కర్షక స్థాయి నుంచి శాసన సభ్యునిగా రాజకీయ ధీరునిగా ఎదిగిన ఎమ్మెల్యే కార్మికుల పక్షపాతి అని అన్నారు. ఇప్పటి వరకు ఆటో ట్రాలీ డ్రైవర్ ఓనర్ యూనియన్ నగరంలో అభివృద్ధి చెందిందని అన్నారు. ఎమ్మెల్యే చేసిన సహాయ సహకారాలతో నగరంలో ఆటో ట్రాలీ అడ్డాలలో జీవనోపాధి ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంతుల శ్రీను, రమేష్, హుస్సేన్, రాజేష్, సోమేష్, కత్తుల, రమేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన మేయర్ దంపతులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా వరంగల్ మహానగర మేయర్ గుండు సుధారాణి గుండు ప్రభాకర్ దంపతులు, తనయుడు విజయ్ రాజ్‌తో కలిసి సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్ ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన ఆంగ్ల సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మినీ మేడారం జాతర పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

### స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
### కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :**

ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 4 వ తేదీ వరకు జరిగే మినీ మేడారం జాతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం మినీ మేడారం జాతర పనులపై జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పీఓ అంకిత్ లతో కలిసి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మేడారం భక్తుల సంఖ్య పెరుగుతుందని, మినీ మేడారం జాతరకు 4 లక్షల నుండి 5 లక్షల మంది వచ్చే అవకాశం ఉందని, జాతరకు రూ. 2 కోట్ల 8 లక్షలు కలెక్టర్ ప్రతిపాదనలు పంపారని మంత్రి తెలిపారు. మేడారం జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల సౌకర్యాలు ప్రభుత్వం తరుపున కల్పించనున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య మినీ మేడారం జాతర నిర్వహణపై అభివృద్ధి కార్యక్రమాలను మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ మేడారంలో భక్తులకు మంచినీటి సదుపాయంతో పాటు ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్లు మేడారంలో శానిటైజర్‌తో పాటు మేడారం పరిసర ప్రాంతాలను మేడారం గద్దెల వద్ద శుచి, శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధ్వంసమైన రోడ్లకు పనులు ప్రారంభించాలని, అనుమతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు నిర్లక్ష్యం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొండాపూర్, ఐలాపూర్ వంటి ప్రాంతాల్లో జరిగే మినీ జాతర ఏర్పాట్లకు ప్రభుత్వం తరపున దేవదాయం శాఖ తరపున నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద చలువ పందిర్లు, ఏర్పాటు చేసి మ్యాటింగ్ చేయాలని, బంతిపూల దండలతో అలంకరణ చేయాలని మంత్రి సూచించారు. అనంతరం జీవో 58 ప్రకారం పేదలకు ఇండ్ల పట్టాల పత్రాలను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేశ్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా రైతు సమన్వయం సమితి అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, డిఆర్‌ఓ కె. రమాదేవి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య, డిపిఒ వెంకయ్య, మేడారం పూజారులు సిద్దబోయిన జగ్గారావు, కాక కిరణ్, సమ్మక్క సారలమ్మ పూజారులు వివిధ మండలాల జడ్పీటీసీలు, ఎంపిటీసీలు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.





### కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

ములుగు జిల్లా కేంద్రంలో ఈ నెల 18 వ తారీఖు నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే వైద్య బృందానికి గ్రామాలలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకరించాలని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు గ్రామస్థాయిలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో సిఎం కేసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, దీనిని గ్రామాలలోని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.